DATE: 29-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 26
పేజీలు - 08
వెల: రూ 5/-

శుక్రవారం 29 ఏప్రిల్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



29న ప్రభుత్వ ఇఫ్తార్ విందు
ఎల్‌బి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు
2లో



రాష్ట్రానికి ఏంచేసిందో చెప్పకునే ధైర్యమేదీ?
కేంద్రాన్ని, భాజపాని విమర్శించడానికే ప్లీనరీ
2లో

# అన్నింటికీ రాష్ట్రాలదే తప్పన్న రీతిలో వ్యవహారాలు

## మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ రాహుల్
## మోడీది నిర్బంధ వ్యవహారమని ట్వీట్
## 1500 కోట్లు పెట్రో సబ్సిడీ భరిస్తున్నాం
## మోడీ వ్యాఖ్యలపై మమత మండిపాటు

న్యూఢిల్లీ,ఏప్రిల్28: రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్‌లపై పన్నులు తగ్గించడం లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇంధనంపై విధించే పన్నుల్లో 68 శాతం వరకు కేంద్ర ప్రభుత్వమే తీసుకుంటోందని, అయినప్పటికీ



మోదీ రాష్ట్ర ప్రభుత్వాలను నిందిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ గురువారం ఇచ్చిన ట్వీట్‌లో, పెట్రోలు, డీజిల్ ధరలు అత్యధిక స్థాయిలో ఉన్నా, బొగ్గు కొరత, ఆక్సిజన్ కొరత వేధిస్తున్నా కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలపైకి నెట్టేస్తోందన్నారు. మోదీ చెప్తున్న సమాఖ్యతత్వం సహకారాత్మకం కాదని, నిర్బంధమని తెలిపారు. అధిక ఇంధన ధరలు – రాష్ట్రాలను నిందించు..బొగ్గు కొరత రాష్ట్రాలను నిందించు...ఆక్సిజన్ కొరత – రాష్ట్రాలను నిందించు... అన్ని తీరులో కేంద్రం ఉందన్నారు. ఇంధన పన్నుల్లో 68 శాతం కేంద్రమే తీసుకుంటుంది. అయినప్పటికీ, పీఎం బాధ్యతను వదులుకుంటున్నారు. మోదీ – మిగతా 2లో



# హైదరాబాద్‌లో అతిపెద్ద గూగుల్ క్యాంపస్

## శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్
## పలు సేవలపై ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ
## రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
## లైఫ్‌సైన్సెస్ రంగంలో 100 బిలియన్ డాలర్ల సాధనే లక్ష్యం
## థర్మోఫిషర్స్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్28: అమెరికాలోని మౌంటెన్ వ్యూలో ఉన్న తమ ప్రధాన కార్యాలయం తర్వాత టెక్ దిగ్గజం గూగుల్ 3.3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో నిర్మించతలపెట్టిన రెండవ అతిపెద్ద క్యాంపస్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. పౌర సేవలు, విద్య, ఇతర రంగాల్లో ప్రభుత్వానికి గూగుల్ సాంకేతిక సహకారాన్ని అందించనుంది. ఇప్పటికే అనేక ప్రాజెక్టుల్లో గూగుల్‌తో కలిసి పని చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ ఒప్పందంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గూగుల్ తన మూలాలను మరింత బలోపేతం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గూగుల్ 2017 నుంచి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేస్తోందని తెలిపారు. ఇంతకు ముందు చేసుకున్న ఎంవోయూలు గొప్ప కార్యక్రమాలకు దారి తీశాయన్నారు. యువత, మహిళలు, విద్యార్థులు, పౌరసేవల్లో మార్పు తీసుకురావడంపై దృష్టి సారించామని – మిగతా 2లో

# అసోం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## శాంతిస్థాపన లక్ష్యంగా బీజేపీ కృషి

క్యాన్సర్ ఆస్పత్రిని జాతికి అంకితం చేసిన ప్రధాని
డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్లనే గ్రోత్
అసోం పర్యటనలో ప్రధాని మోడీ
పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

5లో



# కరోనా కేసులతో అప్రమత్తం అయిన రాష్ట్రాలు

## ఢిల్లీ, తెలంగాణ బాటలో అనేక రాష్ట్రాలు
## మాస్కులు తప్పనిసరిచేస్తూ ఆదేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్28: కొవిడ్–19 కేసుల సంఖ్య పెరుగుతుండటంతో పలు రాష్ట్రాలు మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మాస్క్‌ని తప్పనిసరి చేశాయి. ఇప్పటికే ఢిల్లీ,తెలంగాణ రాష్ట్రాలు మాస్కులను తప్పనిసరి చేశాయి. గత వారం కొవిడ్ – మిగతా 5లో

# బీజాపూర్-హైదరాబాద్ రహదారి నిర్మాణానికి 29న శంకుస్థాపన



చేవెళ్ల ,ఏప్రిల్ 28 :హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి ఈ నెల 29న కేంద్ర ఉపరితల రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేయనున్నట్లు భాజపా మండల అధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి – మిగతా 2లో



# నల్లగొండకు సీఎం వరాల జల్లు

## నుడాపై అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష
## పలు కార్యక్రమాల ప్రకటన

నల్లగొండ,ఏప్రిల్28: నల్లగొండ పై ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి వరాల జల్లు కురిపించారు. నల్లగొండ మున్సిపాలిటీని ఆధునికరించేందుకు గాను నుడా నల్లగొండ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు మరిన్ని వరాలు ప్రకటించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తండ్రి దివంగత నర్సింహ దశదిన కర్మలో పాల్గొనేందుకు సీఎం గురువారం నార్కట్‌పల్లికి చేరుకున్నారు. అనంతరం జిల్లాకు చెందిన విద్యుత్ శాఖామంత్రి జగదీష్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ రమణాచారి తదితరులతో కలసి నుడా పై సీఎం కేసీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రం ప్రవేశంలో ఉన్న మర్రిగూడ బైపాస్ రోడ్ పై ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన – మిగతా 5లో

# తెలంగాణలో మరో ఉద్యోగ నోటిఫికేషన్

## ఎక్సైజ్, రవాణా శాఖలో 677 ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్,ఏప్రిల్28: రాష్ట్రంలోని ఉద్యోగార్థులకు ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. తెలంగాణ సర్కార్ వరుసగా నోటిఫికేషన్‌లను విడుదల చేస్తోంది. ఇప్పటికే పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీ, గ్రూప్–1 నోటిఫికేషన్‌ను ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తాజాగా ఎక్సైజ్, రవాణా శాఖలో 677 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో.. ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్(హెచ్‌వో) 6 పోస్టులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్(ఎల్‌సీ) 57 పోస్టులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల 614కు నోటిఫికేషన్ వెలువడింది. అర్హులైన అభ్యర్థుల నుంచి మే 2 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి మే 2 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించొచ్చు. – మిగతా 2లో

# గుణాత్మక పాలన అంటే కుటుంబ పాలనా..!

- సర్జికల్ స్ట్రయిక్స్ ప్రూఫ్‌లు అడిగే వ్యక్తికి దేశ సమగ్రత తెలుసా
- 8 ఏళ్లుగా తెలంగాణలో ఏం ఉద్ధరించారో చెప్పాలి
- సీఎం కేసీఆర్ విమర్శలపై ఘాటుగా స్పందించిన కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్28: బీజేపీ అంటే టిఆర్ఎస్ నేతలు, కేసీఆర్ కుటుంబం భయపడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబీకుల మాటలు, తీర్మానాలు అభూత కల్పనలని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని ఉద్ధరించేది టీఆర్ఎస్, కేసీఆర్ కుటుంబమే అని మాట్లాడుతున్నారని, తెలంగాణలో – మిగతా 5లో

## ప్రజానాడి



# అన్నింటికీ రాష్ట్రాలదే తప్పన్న రీతిలో వ్యవహారాలు

మొదటిపేజీ తరువాయి..

సమాఖ్యతత్వం సహకారాత్మకం కాదు, అది నిర్బంధం' అని రాహుల్ ట్వీట్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం కోవిడ్-19 పరిస్థితిపై మాట్లాడేందుకు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెట్రోలు, డీజిల్ ధరల గురించి ప్రస్తావించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం ఉండాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది నవంబరులో లీటరు పెట్రోలుపై ఎక్సయిజ్ డ్యూటీని రూ.5 చొప్పున, లీటరు డీజిల్‌పై ఎక్సయిజ్ డ్యూటీని రూ.10 చొప్పున తగ్గించిందని, దీనికి అనుగుణంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వ్యాట్‌ను తగ్గించి, ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందజేశాయని, మరికొన్ని రాష్ట్రాలు ఈ విధంగా చేయలేదని చెప్పారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించలేదని చెప్పారు. దీనివల్ల ఆ రాష్ట్రాల ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు. అదే విధంగా పన్నులు తగ్గించిన రాష్ట్రాలకు కూడా అన్యాయం జరుగుతోందన్నారు. కర్ణాటక, గుజరాత్ వంటి రాష్ట్రాలు తమ వ్యాట్‌ను తగ్గించుకున్నాయని చెప్పారు. వ్యాట్ తగ్గించని రాష్ట్రాలు దానిని తగ్గించిన రాష్ట్రాల కన్నా ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్నాయన్నారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, శివసేన, టీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీంతో కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పురి స్పందిస్తూ, ప్రతిపక్షాలు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో దిగుమతి చేసుకునే మద్యంపై పన్నులను తగ్గించడం కన్నా ఇంధనంపై పన్నులను తగ్గిస్తే పెట్రోలు చౌక ధరకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లీటరు పెట్రోలు, డీజిల్‌లపై వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (వ్యాట్) రూ.14.50 నుంచి రూ.17.50 వరకు ఉంటోందని, ఇతర పార్టీల పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో వ్యాట్ రూ.26 నుంచి రూ.32 వరకు ఉంటోందని చెప్పారు. ప్రతిపక్షాల ఉద్దేశం కేవలం నిరసన తెలిపడం, విమర్శించడమేనని, ప్రజలకు ఉపశమనం కల్పించాలన్న లక్ష్యం ప్రతిపక్షాలకు లేదని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇంధన ధరలపై సుంకాలు తగ్గించినప్పటికీ, కొన్ని రాష్ట్రాలు పన్నులు తగ్గించడంలేదని, సహకార సమాఖ్య స్ఫూర్తితో ఇకనైనా ఆయా రాష్ట్రాలు పన్నులను తగ్గించాలని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యల పట్ల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో తమ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై సుమారు 1500 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు దీదీ అన్నారు. ప్రధాని మోదీ తప్పుదోవ పట్టించేలా వన్‌సైడ్‌గా మాట్లాడినట్లు ఆమె ఆరోపించారు. ప్రధాని వెల్లడించిన అంశాలు అవాస్తవం అన్నారు. పెట్రోల్, డీజిల్‌పై తమ ప్రభుత్వం మూడేళ్ల నుంచి లీటర్‌పై ఒక రూపాయి సబ్సిడీ ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. తమ రాష్ట్రానికి కేంద్రం బాకీ ఉందని, సుమారు 97 వేల కోట్లు కేంద్రం నుంచి రావాలని ఆమె అన్నారు. అయితే తమకు రావాల్సిన అమౌంట్‌లో సగం వచ్చినా.. ఆ మరుసటి రోజే 3000 కోట్ల పెట్రో సబ్సిడీ ఇవ్వనున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. సబ్సిడీతో తనకు సమస్య లేదని, కానీ ప్రభుత్వాన్ని నడపడం ఎలా అని ఆమె ప్రశ్నించారు. సీఎంలతో జరిగిన సమావేశంలో తమకు కౌంటర్ ఇచ్చే అవకాశం రాలేదన్నారు. పెట్రో సబ్సిడీ ఇస్తున్న యూపీ, గుజరాత్ రాష్ట్రాలను మోదీ పొగడడాన్ని ఆమె తప్పుపట్టారు. ఆ రాష్ట్రాలకు కేంద్రం మంచి ఆర్థిక సహకారం అందుతోందన్నారు. రాష్ట్రాలను తప్పుపట్టడం చాలా నీచమైన ఎజెండా అని తృణమూల్ పార్టీ విమర్శించింది. ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేయవద్దు అని ఆ పార్టీ తన ట్వీట్‌లో పేర్కొన్నది.

# హైదరాబాద్‌లో అతిపెద్ద గూగుల్ క్యాంపస్

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి మంచి వాతావరణాన్ని కల్పిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో పెట్టుబడుకలు అనేకులు ఆకర్శితులై వస్తున్నారని అన్నారు. 2030 లోపు లైఫ్ సైన్సెస్ రంగంలో 100 బిలియన్ డాలర్ల సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో థర్మో ఫిషర్స్ ఇండియా ఇంజినీరింగ్ సెంటర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. లైఫ్ సైన్సెస్‌లో డేటా సైన్స్ కలుస్తుందన్నారు. థర్మో ఫిషర్స్ పరిశోధన, అభివృద్ధి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. 15 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఈ సంస్థ ఏర్పడుతున్నదని చెప్పారు. దీంతో నైపుణ్యం కలిగిన 450 మందికిపైగా ఇంజినీర్లు పనిచేస్తారన్నారు.థర్మో ఫిషర్స్ కొత్త ఉత్పత్తులు, విశ్లేషణాత్మక పరిష్కారాలకు కేంద్రంగా ఉండనుందని చెప్పారు. ఈ సంస్థ పరిశోధన కోసం ఏటా 1.4 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని వెల్లడించారు. ఈ సంస్థ ఇప్పటికే ఉత్పత్తి, భూ, నీటి వనరులపై పరిశోధన చేస్తున్నదని తెలిపారు. గత నెలలో బోస్టన్‌లో థర్మో ఫిషర్స్ ప్రతినిధులను కలిశానని గుర్తుచేశారు. పరిశోధన కేంద్రాల విషయంలో ఆసియాలోనే క్రియాశీలక స్థానంలో ఉన్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. నైపుణ్యం, సామర్థ్యం విషయంలోనూ హైదరాబాద్‌ది ప్రత్యేక స్థానమని చెప్పారు. నగరంలో ఇప్పటికే ఐడీపీఎల్, ఇక్రిశాట్, సీఎస్ఐఆర్ వంటి ఎన్నో పరిశోధన కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్లోబల్ కేపబిలిటి సెంటర్లకు కూడా హైదరాబాద్ మంచి ప్రదేశమని వెల్లడించారు.



# రాష్ట్రానికి ఏంచేసిందో చెప్పకునే ధైర్యమేదీ?

## కేంద్రాన్ని, భాజపాని విమర్శించడానికే ప్లీనరీ
## తెరాస పతనం ప్రారంభం అయ్యిందన్న బండి

నారాయణపేట,ఏప్రిల్28: కేంద్రాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికే తెరాస ప్లీనరీ సమావేశాలు నిర్వహించిందని, ప్లీనరీ తీర్మానాల వల్ల తీర్మానాలు చూసి తెరాస నేతలే నవ్వుకుంటున్నారని, ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి పోయిన మంత్రివర్గంలో ఎంతమంది మహిళలకు పదవులిచ్చారో చెప్పాలన్నారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు. తెరాస పాలనలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయని, రజాకార్ల సమయంలోని ఆఘాయిత్యాలు తెరాస పాలనలో చూస్తున్నామన్నారు. కేంద్రంలో 27 మంది బీసీలకు మోదీ మంత్రి పదవులిచ్చారని, ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు బీసీలని తెరాస పాలనలో బీసీలకు ఎన్ని మంత్రి పదవులు దక్కాయో చెప్పాలన్నారు. 60వేల కోట్ల ఎరువులపై రాయితీ ఇచ్చి తక్కువ ధరకు రైతులకు ఎరువులు ఇస్తున్న ప్రభుత్వం భాజపా ప్రభుత్వమని చెప్పారు. పెట్రోల్, డీజీల్ ధరపై వ్యాట్ తగ్గించకుండా కేంద్రాన్ని తప్పుపట్టడమేంటన్నారు. పాలమూరులో వలసలు లేవన్న కేసీఆర్ అక్కడికి రావాలని, నారాయణపేట నుంచి ముంబయికి వెళ్లే బస్సు ఎక్కిస్తానన్నారు. ధాన్యం కొనుగోలు చేస్తున్నది కేంద్రం అయితే కేసీఆర్‌కు అభినందనలు తెలుపుతూ తీర్మానం చేయడమేంటని ఎద్దేవా చేశారు. కేంద్ర పంచాయతీ రాజ్ ప్రకటించిన ఉత్తమ గ్రామాల్లో 20కి 19 తెలంగాణవే ఉన్నాయని గొప్పులు పోతున్న మంత్రులు.. ఆ గ్రామాలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆ గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. తక్షణం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్లీనరీల్లో హామీలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారు. తెరాస ప్లీనరీలో మాత్రం కేంద్రం, భాజపానే లక్ష్యంగా చేసుకున్నారు. ప్లీనరీలో భాజపా నేతలను అసభ్య పదజాలంతో దూషించారు. ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తెరాస నేతలు గందరగోళం చేశారు. రూ.4 లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.



దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. తెరాస పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయబోతుందో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు.
కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే తెరాస ప్లీనరీ సమావేశాలు నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 8ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే ప్లీనరీ సమావేశాలు నడిచాయని అన్నారు. నారాయణపేట జిల్లా ఊట్కూరులో పాదయాత్ర శిబిరంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఏం చేసిందో చెప్పుకోలేని పరిస్థితికి తెరాస చేరుకుందని, రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. రెండోదశ ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తెరాసకు భాజపా భయం పట్టుకుందన్నారు. తాను సంధించిన 21 ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమే ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్లీనరీ దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసింది కేసీయార్ కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. తెరాసకు తెలంగాణ వీఆర్ఎస్ ఇచ్చిందని, బీఆర్ఎస్ కాకపోతే,, అంతర్జాతీయ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌పై అభిమానం ఒలకబోసిన ముఖ్యమంత్రి ..ఆయనపై చెప్పులేసిన వాళ్లలో కేసీఆర్ లేరా చెప్పాలన్నారు. కమ్మ సామాజిక వర్గాన్ని నమ్మించడానికే తప్ప ఎన్టీఆర్ పై ప్రేమతో కాదన్నారు. పార్టీ ఆస్తులు వెయ్యి కోట్లని ప్రకటించిన ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ ఆస్తులు ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది ముఖ్యమంత్రేనని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా

### బీజాపూర్-హైదరాబాద్ రహదారి నిర్మాణానికి 29న శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. తెలంగాణలో రూ.12 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారుల నిర్మాణానికి ఒకేసారి శంకుస్థాపన చేయనున్నారని... అందులో భాగంగా బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మాణాన్ని కూడా ప్రారంభిస్తారన్నారు. చేవెళ్లలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నా.. అది తమ ఘనతే అంటూ తెరాస నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. బీజాపూర్ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 970 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణతో ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు పడుతున్న కష్టాలు తొలగనున్నాయన్నారు. కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, కృష్ణగౌడ్, నాయకులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, అభిషేకర్, అభిలాశ్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరిలాల్, గోవర్ధన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో ఉద్యోగ నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

మొత్తం 16,614 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసిన విషయం విదితమే. ఇందులో 16,027 కానిస్టేబుల్ ఉద్యోగాలు కాగా, మిగతా 587



ఎస్ఐ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొత్తం 503 గ్రూప్-1 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా 18 శాఖలకు చెందిన పోస్టులను భర్తీ చేయనున్నట్టు కమిషన్ వర్గాలు వెల్లడించాయి. ఇందులో డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 42, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు-91, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్-48, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టులు-41, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్-38, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్-40, ఎంపీడీవో పోస్టులు-121తో పాటు మరికొన్ని పోస్టులు ఉన్నాయి.



### దళిత బంధు లబ్దిదారులు లాభదాయక యూనిట్‌లను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్,ఏప్రిల్ 28 :దళితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసమే దళిత బందు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, భవిష్యత్తులో దళితులు వెనక్కి తిరిగి చూసుకోకుండా ముందుకు వెళ్లాలని మహబూబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు.కొత్తగూడలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్దిదారుల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కె. శశాంక, ములుగు ఎమ్మెల్యే సీతక్క తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, అట్టడుగున ఉన్న దళితుల జీవితంలో బలమైన మార్పులు తీసుకొని రావడానికి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దళిత కుటుంబానికి 10 లక్షలు సహాయం అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ పది లక్షలలో 10 వేలు దళిత రక్షిత నిధికి మల్లించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఆదుకోవడానికి ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ లో 12, గంగారం లో 7 మందిని దళిత బంధు లో ఎమ్మెల్యే ఎంపిక చేశారని, రానున్న రోజుల్లో మరింత మంది దళితులకు ఇచ్చే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో మీరు వారికి రోల్ మోడల్ గా నిలవాలని తెలిపారు. ఇంతకుముందు మనం రుణం కావాలంటే బ్యాంక్ ద్వారా సవాలక్ష నిబంధనలు, మన వంతుగా కొంత మొత్తం, సబ్సిడీ కొంత మొత్తంగా ఉండేదని, కానీ దళిత బంధు లో ఎటువంటి నిబంధనలు, తిరిగి చెల్లించే పద్ధతి లేకుండా 10 లక్షలు మీ ఖాతాలో జమ కావడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. రకరకాల యూనిట్ ల కలయికతో ఒకటి కంటే ఎక్కువ, ఇద్దరు, ముగ్గురు కలిసి ఒకే యూనిట్ గా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. యూనిట్‌లపై అధికారులు అవగాహన కల్పిస్తారని, క్షేత్ర పర్యటన చేయించి పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.యూనిట్ లను ఏర్పాటు చేసుకొన్న అనంతరం అమ్మే ఆలోచన చేయవద్దని, అందుకు అవకాశం లేదని తెలిపారు. మీకు మంజూరైన నిధులు మీకే ఉంటాయని, కొంత మొత్తం తో ఒక యూనిట్ ఏర్పాటు చేసుకుంటే మిగిలిన మొత్తం వెళ్ళిపోతుంది అనే అనవసర సందేహాలు మనసు నుండి తొలగించాలని సూచించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు రెండు మండలాలకు చెందిన 19 మంది దళిత బంధు లబ్దిదారులకు అవగాహన కలిస్తున్నామని, అధికార యంత్రాంగం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అవగాహన కలుస్తుంది అని, ఇతరులను చూసి, తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని, పూర్తిగా అవగాహన పొంది లాభదాయక యూనిట్ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతం అయి, మీతో పాటు పది మందికి ఉపాధి కల్పిస్తూ, ఆర్థికంగా నిలదొక్కుకుని భవిష్యత్తులో మీ వారసులకు మంచి భవిష్యత్తును అందించాలని తెలిపారు.భవిష్యత్తులో మళ్ళీ వెనక్కి తిరిగి చూసే విధంగా కాకుండా, కుటుంబంలోని మహిళలతో, సభ్యులతో చర్చి మంచి నిర్ణయం తీసుకొని యూనిట్ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.

# 29న ప్రభుత్వ ఇఫ్తార్ విందు

## ఎల్‌బి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

హైదరాబాద్,ఏప్రిల్28: రంజాన్ సందర్భంగా ఈనెల 29న ముస్లింలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్టు పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈమేరకు ఎల్బీస్టేడియంలో పెద్దయెత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.మంత్రి తలసానితో పాటు హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీంలు నెలరోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నిమతాల పండగలను ప్రభుత్వం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇఫ్తార్ విందుకు వచ్చే ప్రతినిధులకు ప్రత్యేక పాస్ లను జారీ చేసినట్టు తెలిపారు. రంజాన్ సందర్భంగా పేద ముస్లీంలకు ప్రభుత్వం తరపున దుస్తులను కూడా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. ఎల్బీస్టేడియంలో జరిగే ఇఫ్తార్ విందుకుముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటుచేసినట్టు తెలిపారు.



# మృతుని నుండి కళ్ల జత సేకరణ

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ,లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యములో గురువారం నాడు స్థానిక జనగామ వాసి గార్లపాటి కృష్ణమూర్తి (77) అనారోగ్యముతో మృతి చెందగా వారి కుటుంబం, కొడుకు శ్రీనివాస్ అంగీకారంతో కళ్ళ జతను సేకరించి ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్



కు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు చైర్మన్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్ మాట్లాడుతూ లయన్స్ జిల్లాలో ఇప్పటి వరకు 12 ఐ బాల్స్ లను సేకరించామన్నారు. ఈ కార్యక్రముములో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్, అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ అధ్యక్షుడు లయన్ పజ్జూరి లక్ష్మీ నర్సయ్య,డైమండ్స్ కోశాధికారి లయన్ బిజ్జాల నవీన్, లయన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, లయన్ కృష్ణ జీవన్ బజాజ్, జి.ఎస్.టి.మెంబర్, లయన్ తొడుపునూరి వెంకట నారాయణ, చిమ్మ, గోవింద్ లోహియా, పజ్జూరి జయహరి, యంసాని ఆంజనేయులు, మహంకాళి శ్రీనివాస్, నల్ల మధు, అయిత శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి దేవస్థానం వేలం పాట నిర్వహణ

**హుస్నాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయశాఖ పరిశీలకులు శర భీమేశ్వర దేవస్థానం సిద్దిపేట కార్యనిర్వహణాధికారి రవికుమార్ దేవాలయ ఈవో విశ్వనాథశర్మ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ రవీందర్ గౌడ్ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆదాయ వ్యయ టెండర్లు నిర్వహించారు ఆదాయ టెండర్ అయినా లడ్డూ పులిహోర ప్రసాదములు అమ్ముటకు ఒక లక్ష 67,000 రూపాలు దేవాలయంలో సీసీ కెమెరాల కు 79 వేల రూపాలు మరియు ఎలక్ట్రానిక్ డెకరేషన్లకు ,46 వేలు, రంగులు సున్నాలు లకు 75000 వేలు, క్యాటరింగ్ ఒక్కరికి 115, రూపాయలు దేవాలయ ప్రాంగణం శుభ్రం చేయుటకు, 3300 రూపాయలు టెండర్లు ఖరారు చేసినట్లు,



ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు, అలాగే మిగతా టెండర్లు శనివారం రోజున నిర్వహిస్తున్నామని, ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు టీ, పరమేశ్వర్ శర్మ జూనియర్ అసిస్టెంట్, నీల కుమారస్వామి, అటెండర్ పున్న హనుమంతు, పున్న రాజయ్య, గీకురు రమేష్, ఆయా జిల్లాల నుంచి వచ్చి టెండర్లను దక్కించుకున్న వ్యాపారస్తులు పాల్గొన్నారు.



సిద్ధిపేట్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

# ఎర్రబెల్లి -2 మహిళా సహకార పాల సంఘం ప్రారంభోత్సవం

**- మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** ఉమ్మడి భీమదేవరపల్లి మండలం ఎర్రబెల్లి గ్రామంలో ములుకనూర్ స్వకృషి మహిళా సహకార సంఘం పాల కేంద్రాన్ని ముల్కనూరు సహకార బ్యాంకు అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి గురువారం





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా రైతుల ద్వారా ఏర్పడ్డ స్వకృషి సహకార సంఘాల పాల ద్వారా మంచి లాభాలు గడించవచ్చునని అన్నారు. ముఖ్యంగా కరవు ప్రభావిత ప్రాంతాల్లో పశువుల పోషణ ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుందన్నారు. వ్యవసాయానికి అనుగుణంగా భూములున్నప్పటికీ పూర్తిగా వర్షాధార ప్రాంతం కావడంతో అత్యధికులు పశువుల పోషణ ద్వారా జీవిస్తున్నారని అన్నారు. అందుకే ములుకనూర్ మహిళా స్వకృషి డెయిరీ దేశవ్యాప్తంగా పేరు గడించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షురాలు విజయ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిరిసన్నగూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**వైద్య సేవలు అభినందనీయం**

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వర్ధన్నపేట ఏసీపీ ఈ రమేష్ అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని సిరిసన్న గూడెంలో ఫెయిత్ క్రైస్ట్ టెంపుల్, ఐసిసివైడబ్ల్యూ మినిస్ట్రీ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఏసిపి రమేష్ తో కలిసి సీఐ చేరాలు, ఎస్ఐ వంశీ కృష్ణ, తహశీల్దారు పాల్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు కరువయ్యాయని, ఈ పరిస్థితిలో గ్రామీణ పేదలకు వైద్యం అందించే లక్ష్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. వైద్యం వ్యాపారం అయిపోయిందని, పేదవాళ్లు వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి పరిస్థితుల్లో వైద్య శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సిరిసన్నగూడెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలా ప్రతి మారుమూల గ్రామంలో ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు వెల్లడించారు. ఈ శిబిరంలో ఎసిపి రమేష్, తహశీల్దారు పాల్ సింగ్, సర్పంచ్ కరుణా కూడా బీపీ, కంటి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని, సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా మినిస్ట్రీ పౌండర్, డైరెక్టర్ అనంతోజు రక్షిత కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య



శిబిరానికి సిరిసన్నగూడెంతో పాటు వల్మిడి, కంబాల కుంట తండా, చిన్నమడూరు, దర్దేపెల్లి, ముత్తారం, పాలకుర్తి, అప్పిరెడ్డి పల్లి, నేలపోగుల తదితర గ్రామాల నుండి సుమారు 500 మంది వరకు తరలివచ్చి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ మేనేజర్ జవహర్ కెనడీ, డాక్టర్ జయరాజు, డాక్టర్ స్వేచ్ఛ, కటారి నెల్సన్ డేవిడ్, సర్పంచ్ కరుణ ఇంద్రారెడ్డి, మాధవి మహేందర్ రెడ్డి ఫాస్టర్ ప్రేమలత సుదర్శన్, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, మనెమ్మ, శాంతమ్మ దేవదానం చంద్రయ్య, శివనారాయణ, సత్తెమ్మ, వంగాల సురేష్, గాయాల రవి, గాయాల సంపత్ పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**మేడే నాడు గ్రామాల్లో ఎఐటియుసి ఎర్రజెండాలు ఎగరేయాలి**

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తూ, శ్రమను దోపిడీ చేస్తూ కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తున్నాయని ఎఐటియుసి జనగామ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం జనగామ గబ్బెట గోపాల్ రెడ్డి భవన్




లో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కెమిడి మల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనువాస్ మాట్లాడుతూ కార్మికులపై ఆంక్షలు విధిస్తూ పెట్టుబడిదారీలకు అనుకూల మైన చట్టాలు రూపోందిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు వరంగా యిస్తూ సామాన్యులపై గ్యాస్, డిజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ మోయలేని భారం మోపుతున్నారని అన్నారు. చికాగో కార్మికుల తిరుగుబాటు తో వేలాది కార్మికుల త్యాగఫలితమే మేడే అని, మేడే అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మేడే నాడు గ్రామ, పట్టణ ప్రాంతాలలో భవన నిర్మాణ రంగాల, హమాలి, ఆటో కార్మికులు, అన్ని రంగాలకు చెందిన కార్మికులు, ఎఐటియుసి ఎర్రజెండాలు ఎగరేయాలని కోరారు. మేడే సందర్భంగా ఎఐటియుసి ముద్రించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెటె శ్రీశైలం, గూడెల్లి రాజు, చామకూర యాకూబ్, లింగాల రాములు, బి.ఉప్పలయ్య, గొలనుకొండ నాగరాజు, గొట్టెటి రాజు, రామింట్ల అయిలయ్య, దాయ నగేష్, మద్రికుకల సాయిలు, ముల్కల లక్ష్మయ్య, జయల సిద్దయ్య, ఎర్ర సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియా

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**హుస్నాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలోని సమీప వాగు నుండి ఇసుక రవాణా ఇష్టారాజ్యంగా కొనసాగు




తోంది. ఈ తతంగమంతా చూస్తూ నిమ్మకు నీరెత్తినట్టు గా అధికారులు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇదేమిటని ఇసుక సూరులను అడగగా.... స్థానిక అధికారుల అండదండలు ఉన్నాయని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమ ఇసుక రవాణా చేయడం ప్రభుత్వ విరుద్ధం అని తెలిసిన, స్మగ్లర్లు పలు వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారానే ఇసుక రవాణా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ అధికారులు మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు ఎస్ఆర్వో (సాండ్ రీజనల్ ఆఫీసర్) లను నియమించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఎస్ఆర్వోలు అడ్డుకట్ట వేయాల్సింది పోయి అక్రమార్కులకే వారు కొమ్ముకాస్తున్నారనీ, నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా ఉంటూ ఇసుక ఆక్రమణకు సహకరిస్తున్నారని వాదనలు వినిపిస్తూన్నాయి. రాత్రిపూట కొందరు ఇసుక బకాసురులు పట్టణానికి చుట్టుపక్కల ఉన్న వాగులు, నుంచి ఇసుకను తవ్వి పట్టణానికి తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. అలాగే పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతో గృహాల నిర్మాణం ఒక్కసారిగా ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. ఇసుకకు డిమాండ్ రావ డంతో కొందరు నాయకులు నిత్యం ఇసుక ఆక్రమణకు పాల్పడుతున్నారు. అధికారులు సైతం మామూళ్లు తీసుకుంటూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# 'దారుల్ అన్సార్ సొసైటీ' సేవలు అభినందనీయం

**కరీంనగర్ ఏప్రిల్ 28( ప్రజామంటలు):** రంజాన్ పండుగ సందర్భంగా దారుల్ అన్సార్ సొసైటీ సేవలు అభినందనీయమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. షబే ఖదర్ సందర్భంగా కశ్మీర్



గడ్డలోని శాలిమార్ ఫంక్షన్ హాల్లో 200 మంది పేదలకు 300 రూపాయల నగదు, సెమియాలు ఈద్ సామగ్రిని పంపిణీ కార్యక్రమాన్ని దారుల్ అన్సార్ సొసైటీ నిర్వాహకుడు హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోమటిరెడ్డి మాట్లాడుతూ.... పవిత్ర రంజాన్ మాసంలో దారుల్ అన్సార్ సొసైటీ పేద ముస్లింలకు సాయం అందించడం, పండుగ సందర్భంగా పేదల ఇండ్లలో సంతోషాలు నింపడం హర్షణీయమన్నారు. పేదలను ఆదుకునేందుకు దారుల్ అన్సార్ సొసైటీ వంటి సంస్థలు ముందుండాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుండి చేపడుతున్న హాఫిజ్ రిజ్వాన్ ను కోమటిరెడ్డి అభినందించారు. రంజాన్ పండుగను నగర ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో పండుగ నూతన కాంతులు వెదజల్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా దారుల్ అన్సార్ సొసైటీ నిర్వాహకులు కోమటిరెడ్డిని శాలువతో ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శహింషా, నదీమ్, హాఫిజ్ లుక్మాన్, వసీం ఉన్నారు.



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి చెందిన బిజెపి శాఖ సీనియర్ నాయకుడు ముత్యాల జగన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు, నగునూరి శంకర్, శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల మల్లారెడ్డి తదితరులు



# 'మే డే'ను జయప్రదం చేయండి : సి.పి.ఎం.

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను అన్ని రంగాల ప్రజలు, హమాలీలు, తాపీ కార్మికులు, ఆటో కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. గురువారం రఘునాథపల్లి సిపిఎం ఆఫీసులో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాలు 12 గంటలకు పెంచాలని, కార్మికులపై అదనపు పని గంటల భారాన్ని మోపి శ్రమదోపిడి చేస్తుందని విమర్శించారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత లేకుండా కరువైందని అన్నారు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గానికి అండగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మండల కమిటీ సభ్యులు సుని లగల రవి, మైలారం వెంకటేశ్వర్లు, గొలనుకొండ చక్రపాణి, కడారి ఆంజనేయులు, సాగ సాంబరాజు, పొదల లవకుమార్, పండుగ శ్రావణ్, కడారి యాదగిరి, తోకల రాజు పాల్గొన్నారు.

# జనగామలో ఈనెల 30న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** ఈనెల 30న జనగామ లలో గాయత్రి గార్డెన్స్ లో సాయంత్రం 6.41కి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ వేడుకలు జరుపుకోవాలని, హిందూ, ముస్లింలు కలిసి ఈ వేడుకలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం సోదర సోదరీమణులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మండల సభలో తీర్మానం చేసిన సమస్యలు పరిష్కరించాలి

**వెంకటాద్రిపేట యంపిటిసిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**చిల్పూర్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** మండల సర్వసభ్య సమావేశంలో గత సమావేశంలో ప్రవేశపెట్టిన సమస్యలు పరిష్కరించాలని వెంకటాద్రిపేట సిపిఎం పార్టీ యంపిటిసి ఎన్నకుస కుమార్ పరిష్కారం చూపండి అని నిరసన తెలుపుతుండగా సమావేశంలో నుండి పోలీసులు అరెస్ట్ చేసీ తీసుకుపోవడం ఇది ప్రజా వ్యతిరేక





విధానాలను అవలంబిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించకుండ సమావేశంలు నిర్వహించడం తప్ప ప్రజలకు ఓరిగింది ఏమీ లేదని సిపిఎం పార్టీ ఏరియా కమీటి సభ్యులు సాదం రమేష్ అన్నారు. యంపిటిసి ఎన్నకుస కుమార్ మండల యంపిడిఓ కి మా గ్రామానికి అభివృద్ధి నిధులు కేటాయించకుండ నాపైన అధికార పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడల వల్ల గ్రామంలో పనులు చేయడంలో అధికార పార్టీ విఫలం అయింది అని అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన అధికారులు అధికార పార్టీకి ఏజెంట్ మరి మండలంలో అభివృద్ధి కుంటుబడి పోతున్నది అన్నారు. ప్రజాప్రతినిది అని చూడకుండ పోలీసులు అధికార పార్టీ తోత్తులుగా వ్యవహరించిన దృశ్యం ప్రజలు మేధావులు అందరు ఖండించాలని అన్నారు.

# ప్రభుత్వ వైద్యుల డిమాండ్లను పరిష్కారించండి

**- టీజీజీడీఏ నేతల డిమాండ్**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కారించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ (టీజీజీడీఏ) గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. గురువారం గాంధీ టీజీజీడీఏ కార్యాలయంలో జరిగిన అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ....2016 నుంచి పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ వైద్యుల పీ.ఆర్.సీ. ఏరియర్స్, డీఏ చెల్లించడంతో పాటు యూజీసీ ఫుల్ స్కేల్ ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. టీజీజీడీఏ బలోపేతం కోసం, వైద్య విద్య, ప్రజారోగ్య పటిష్టతకు సంస్థాగత నిర్మాణం



చేపడుతున్నామని, త్వరలోనే కోర్టు ద్వారా అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడానికి యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నామన్నారు. అసోసియేషన్ కు వ్యతిరేకంగా పనిచేసే వారిని తొలగించడమే కాకుండా, వారిని శాశ్వతంగా దూరం పెడతామన్నారు. వైద్యులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. సమావేశంలో టీజీజీడీఏ కార్యదర్శి డా. భూపేందర్ రాథోడ్, ట్రెజరర్ డా. రవి, సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు డా. పల్లం ప్రవీణ్, డా. రంగా, డా. వినోధ్, డా. సుభోధ్ కుమార్, డా. శేఖర్, గాంధీ యూనిట్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో ధరలపై మోడీ నాటకాలు !

ప్రధానమంత్రి వీడియోకాన్ఫరెన్స్ ఓ డ్రామా కాన్ఫరెన్స్..తెలంగాణ సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు నిజంగానే సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. పనేం లేదు.. ఫలితం ఏం లేదు. మూడు గంటలు నాలుగు గంటలు ముఖ్యమంత్రులంతా కూర్చొని ఉండాలే. వాళ్లంతా చెప్పేది వినాలే. కరోనా మళ్లీ వస్తున్నది.. దాని కోసం చేపట్టాల్సిన జాగ్రత్తలు పెట్టాలని సమావేశం... కానీ సమావేశంలో మాట్లాడింది మాత్రం ... రాష్ట్రాలు ట్యాక్సులు తగ్గించాలి. కనీసం చెప్పడానికి సిగ్గు ..ఎగ్గన్న ఉండాలి కదా. ప్రజల మీద భారం వేయవద్దంటే మీరెందుకు పెంచుతున్నరు మోదీ గారు నేడు డైరెక్ట్‌గా అడుగుతున్న అంటూ కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై ప్రజలంతా ఆలోచన చేయాలి. నిజంగానే ప్రజలమీద ప్రేమ ఉంటే నువ్వు ఎందుకు పెంచినవ్ అని ప్రధాని మోడీని సూటిగానే ప్రశ్నించారు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించుకోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని సిఎంలతో జరిగిన కాన్ఫరెన్స్‌లో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూల్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. 2015లో అప్పుడున్న ఆర్థిక శాఖ కార్యదర్శి చెబితే ధరలను సరి చేయడానికి రౌండప్ చేయడానికి ఒకసారి సవరించారు తప్ప.. ఈ రోజు వరకు పెట్రోల్, డీజిల్ మీద ఒక పైస కూడా టాక్స్ పెంచలేదని సిఎం కెసిఆర్ కుండబద్దలు కొట్టారు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశంపైనా చర్చించడం లేదు. నిజానికి విజన్ ఉన్న ప్రధానిగా..అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధానిగా దేశానికి ఒరిగిందేమిటన్న ఆలోచనచేయడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు.

పెట్రో ధరల పాపాన్ని రాష్ట్రాలపైకి నెట్టాలన్న దుష్ట ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నట్లుగా సిఎంల కాన్ఫరెన్స్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు ఉన్నాయి. అందుకే అన్ని పక్షాలు మోడీ తీరును తూర్పారా బట్టాయి. పెట్రో ధరలు తగ్గించాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్రమోడీ విజ్ఞప్తి చేయడంపై కాంగ్రెస్ ఘాటుగానే స్పందించింది. ఎందుకంటే కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై మోడీ కూడా విమర్శలు చేసిన విషయం ప్రజలకు గుర్తుండే ఉంటుంది. నిజానికి కేంద్రం ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించి ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా కూడా చెప్పారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారని మండిపడ్డారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని సుర్జేవాలా సూచించారు. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ఎందుకు దాస్తున్నారని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రశ్నించారు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎందుకు ప్రస్తావించడంలేదని అన్నారు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించని కేంద్రం ఇప్పుడు వ్యాట్ తగ్గించాలని ఎందుకు అడుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోడీ తొలుత ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి ఆ తర్వాత రాష్ట్రాలను వ్యాట్ తగ్గించాలని చెప్పితే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై వ్యాట్ తగ్గించాలని కోరడంలో ఔచిత్యం ఇదే అయి ఉంటుంది. పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారని,




బాగుండేది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను(వ్యాట్) తగ్గించకపోవడమే ఇందుకు కారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడుతున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్ట పాటు చేయాలన్న ఆలోచనగా ఉంది. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బెంగాల్ సిఎం మమతా బెనర్జీకూడా ఆరోపించారు. కరోనాపై సమీక్షించడానికి నిర్వహించిన వర్చువల్ భేటీలో ప్రధానమంత్రి పెట్రోల్ ధరలపై మాట్లాడడం ఏమిటని మమత ఆక్షేపించారు. ఈ భేటీలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరగుదలకు తాము బాధ్యత వహించబోమని మహాసిఎం ఉద్దవ్ థాక్రే అన్నారు. కేంద్రానికి ప్రత్యక్ష పన్నుల్లో 38.3 శాతం, జీఎస్టీ వసూళ్లలో 15 శాతం మహారాష్ట్ర నుంచే వస్తున్నాయని తెలిపారు. తమ వాటా కింద రూ.26,500 కోట్లు రావాల్సి ఉన్నప్పటికీ కేంద్రం ఇవ్వడం లేదని మండిపడ్డారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నటైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచుకోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నాయని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులుకోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

## చెట్టు పైన తేనేపట్టు

అనగనగా రెండు చెట్లు ఉండేవి.అవి రెండు ఎదురెదురుగా ఉండేవి.వాటిలో ఒకటి మంచి గుణం గల వేప చెట్టు ,మరొకటి స్వార్థ గుణం గల చింత చెట్టు.వేప చెట్టు చాలా బాగా ఉండేది.సత్ప్రవర్తన తో మెదిలేది. అన్ని జీవ రాశులలను బాగా మాట్లాడించేది.అన్ని రకాల పిట్టలను, కోతులను తన పైన కూర్చోనిచ్చేది.చింత చెట్టు ఎవ్వరితో సత్ప్రవర్తనతో మెదిలేది కాదు. మంచిగా మాట్లాడేది కాదు.కోతులను,పిట్టను తన కొమ్మలపై కూర్చోనిచ్చేది కాదు .



ఒక రోజు కొన్ని తేనే టీగలు తేనెపట్టు పెట్టడం కోసం చెట్ల కొమ్మలను చూసుకోవడానికి వెళ్ళాయి. వెళ్తూ వెళ్తూ అవి ఈ రెండు చెట్ల దగ్గరకు వెళ్ళాయి. మొదట ఆ తెనే టీగలరాజు చింత చెట్టు దగ్గరకు వెళ్ళి వారి తేనె పట్టు పెట్టుకోవటానికి అడిగాడు.

"ఏంటి ,నా పైన మీ తేనె పట్టా, మళ్లీ ఒక సారి అడిగావో మీ అంతు చూస్తాను " అని చింత చెట్టు బెదిరించింది.

అప్పుడు తేనె టీగల రాజు మేము అంతా నీచంగా కనిపిస్తున్నామా అని బాధపడి వేప చెట్టు దగ్గరకు వెళ్లి అడిగాడు. వేప చెట్టు తేనె పట్టు తనపై పెట్టుకోవడానికి ఒప్పుకున్నది. తేనెటీగలు మంచి చెట్టుకు కృతజ్ఞతలు చెప్పాయి. కొన్ని రోజుల తర్వాత నలుగురు కట్టెలు కొట్టువారు రెండు చెట్లదగ్గరకు వచ్చారు. వేప చెట్టు పైన ఉన్న తేనె పట్టును చూసి భయపడి " మనం ఈ చెట్టును కొడితే ఆ తేనెటీగలతో మన ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. ఇంకొక చెట్టును కొట్టుదాము " అని అందులో ఒక పెద్దాయన అన్నాడు.

మిగిలిన ముగ్గురు సరేనని ఎదురుగా నున్న చింత చెట్టు దగ్గరికి వెళ్ళారు. గొడ్డళ్లు తీసి చింత చెట్టును నరకడానికి తయారయ్యారు. తేనేపట్టును వద్దని పెద్ద తప్పు చేసానని చింత చెట్టుకు అర్థమయింది.

చింత చెట్టుకు వచ్చిన ఆపద గమనించిన వేపచెట్టు తేనెటీగల రాజుతో తన మిత్రుడిని రక్షించమని కోరింది. స్వార్థ బుద్ధి గల చింత చెట్టును కాపాడడం ఇష్టం లేకపోయినా, తమకు ఆశ్రయం ఇచ్చిన వేపచెట్టు మాట కాదనలేకపోయాడు రాజు.

చెట్లు కొట్టే వారిపై తేనెటీగలు దాడి చేసాయి. వారు గొడ్డళ్లు తీసుకుని పారిపోయారు.

ఆరోజు మిమ్మల్ని రావద్దని చెప్పాను.ఈరోజు మీరే నన్ను కాపాడరు "అని చింత చెట్టు క్షమాపణ కోరింది. అది వేపచెట్టు మంచితనం వలనేనని తెలుసుకుంది.అప్పటినుండి చింత చెట్టు ప్రతి జీవరాశితో కలిసిమెలిసి జీవించసాగింది.

చింతల అన్వేష్, 7వ,తరగతి
ఉన్నత పాఠశాల, జక్కాపూర్, 502 276
9959007914

# జీడిమామిడి రైతుల ఆందోళన

## ఎంపిడివో కార్యాలయం ముట్టడి

విజయనగరం,ఏప్రిల్28 : ఈఏడాది తీవ్ర నష్టాలు చవిచూసిన జీడిమామిడి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం నాయకులు గురువారం స్థానిక రాజవొమ్మంగి ఎంపీడీఒ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేపట్టారు. జీడిమామిడి రైతులును ఆదుకోవాలని నినదించారు. తొలిత ఆంధ్రాబ్యాంక్ నుండి ఎంపీడీఒ కార్యాలయం వరకు గిరిజనులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీడీఒ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా గిరిజనసంఘం నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు జీడి మామిడి తోటలపై ఎరువులు, దుక్కుకూలి, పురుగుమందులు రూపేనా ఎకరానికి 20 వేలకు పైబడి అప్పుచేసి పెట్టుబడి పెట్టారని తెలిపారు, తొలుత జీడి మామిడి పూత ఆశాజనకంగా ఉన్నప్పటికీ, పొగమంచు, అకాల వర్షాలు, వాతావరణం అనుకూలించకపోవడం, తెగుళ్ళు దాడి చేయడంతో పూత, పిందే మాడిపోయాయని, దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ఐటిడిఎ తొలుత రైతులకు పూతమందులు ఇచ్చారని, ఆ మందులు పంటపై పిచికారీ చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు,ఏజెన్సీ లో ఎక్కువ మంది రైతులు జీడి మామిడి పంటపైనే ఆదారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన జీడిమామిడి పిక్కలధర తొలుత పది వేలకు పైబడి ఉండగా, రైతులు పండించిన జీడి మామిడి పిక్కలు పూర్తిగా రాకుండానే దళారీలు రేటు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ ధర 8 వేల నుండి 9000 వరకు ఉందని తెలిపారు, వాస్తవానికి పిక్కల బాగోకపోతే రేటు తగ్గిస్తానని, ప్రస్తుతం పిక్కలు బాగున్నా దళారులు సిండికేట్ అయ్యరని రేటు తగ్గించి వేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీడీఏ కలుగజేసుకొని, జీడి మామిడి రైతులకు మద్దతు ధర ప్రకటించి, ఐటీడీఏ నేరుగా జీడిపిక్కలు కొనుగోలు చేయాలని, తీవ్ర నష్టాలు చవిచూసిన జీడిమామిడి రైతులకు ఎకరానికి 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, గత ఏడాది వెలుగు ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలు సొమ్మును రైతులకు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజవొమ్మంగిలో జీడిపిక్కల పరిశ్రమ ఏర్పాటు చేయాలని, ప్రతి ఏడాది సెప్టెంబర్ నెల నుండి ఐటీడీఏ ద్వారా వ్యవసాయ అధికారులు రైతులుకు అవగాహన కల్పించాలని, జీడి మామిడి తోటలకు తెగులు సోకకుండా ఐటీడీఏ ద్వారా రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని, రైతులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయాలని, జీడి మామిడి రైతులను మోసం చేస్తున్న దళారులను అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీడి మామిడి రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు,పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక డిప్యూటీ తాహాశీల్దార్ ఏ సత్యనారాయణకు అందజేశారు. జీడి మామిడి రైతులు డిమాండ్లపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ తాహాశీల్దారు సత్యనారాయణ హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆందోళన విరమించారు.

## సాగునీటి వివక్షత పై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

# ఏప్రిల్ 29-వర్ధంతి

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ,ప్రాజెక్టులపై జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారు. నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో, హొదాలలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రేరేపించడం లో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్నుదన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్‌రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరిజ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప మహానుభావుడు విద్యాసాగర్ రావు అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్ విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 %--% 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యావంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి



పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్టమొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీలకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్రభారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్సరాల పాటు కేంద్ర జలసంఘంలోనే విధులు నిర్వహించడంతో ఆయన దేశవ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగాహన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబరులో కాకతీయ విశ్వవిద్యాలయంచే నిర్వహించబడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయరంగంలో నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.

2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారతదేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీత ను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాలన్నింటినీ కలిపి.. 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యుడిగా, సెంట్రల్ వాటర్ కమిషన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం అనారోగ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్ లో దివంగతులైనారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు

### అర్హులందరికి నిరంతరాయంగా లబ్ధి
### సంక్షేమశాఖ వర్క్‌షాపులో సలహాదారు సజ్జల

గుంటూరు,ఏప్రిల్28(ఆర్‌ఎన్‌ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పరిమితి, కాలపరిమితి లేకుండా అర్హులందరికీ అందిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎంత ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను మాత్రం అమలు చేస్తున్నారని అన్నారు. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో సాంఘిక సంక్షేమశాఖలో అమలవుతున్న పథకాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదే. ముఖ్యమంత్రికి అతి ఇష్టమైన శాఖల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఒకటన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. సంక్షేమ పథకాలు అంటే ముందుగా గుర్తొచ్చేది షెడ్యూల్డ్ కులాలు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌లలో మౌలిక వసతులు కల్పించడానికి రాజీపడే ప్రసక్తే లేదు. గత ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1700 వసతి గృహాల్లో 700 ఎత్తివేశారన్నారు. 'ఆ దిశగానే అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరుతున్నా. ప్రభుత్వ పరంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించే అధికారులు మీరే. సోషల్ ఆడిట్ పెట్టి మరీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. దళితుల కోసం ముందుండి నడిపించే వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి. ఎస్సీ, ఎస్టీల అభిప్రాయాల కోసం సాంఘిక సంక్షేమ శాఖ పూర్తి స్థాయిలో పని చేస్తుంది. ప్రభుత్వం నడిపేది అధికారులైన మీరే' అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు.

### హైదరాబాద్‌లో అతిపెద్ద గూగుల్ క్యాంపస్
### శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్
### పలు సేవలపై ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ
### రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
### లైఫ్‌సైన్సెస్ రంగంలో 100 బిలియన్ డాలర్ల సాధనే లక్ష్యం
### థర్మోఫిషర్స్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్‌ఎన్‌ఎ): అమెరికాలోని మౌంటెన్ వ్యూలో ఉన్న తమ ప్రధాన కార్యాలయం తర్వాత టెక్ దిగ్గజం గూగుల్ 3.3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో నిర్మించతలపెట్టిన రెండవ అతిపెద్ద క్యాంపస్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. పౌర సేవలు, విద్య, ఇతర రంగాల్లో ప్రభుత్వానికి గూగుల్ సాంకేతిక సహకారాన్ని అందించనుంది. ఇప్పటికే అనేక ప్రాజెక్టుల్లో గూగుల్‌తో కలిసి పని చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ ఒప్పందంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గూగుల్ తన మూలాలను మరింత బలోపేతం చేసుకోవడం సంతోషంగా

## ప్రాణాంతక రసాయనాల వాడకంతో విషతుల్యం అవుతున్న మామిడి

### మామిడి వ్యాపారులు నిషేదిత రసాయనాలు వాడకుండా జాగ్రత్తపడాలి

జగిత్యాల జిల్లా కేంద్రంగా ప్రతి సంవత్సరం తెలంగాణకే తలమానికంగా ఉన్న జగిత్యాల మామిడి మార్కెట్(చల్ గల్)లో కొద్దీ రోజుల క్రితం మొదలైన మామిడి మార్కెట్ లో వ్యాపారులు భారీ ఎత్తున మామిడి పండ్ల పక్వానికి నిషేధిత క్యాల్షియం కార్బైడ్ ను వాడుతున్నారు. గతంలోనే మామిడి పండ్ల పక్వానికి నిషేధిత క్యాల్షియం కార్బైడ్ వినియోగించకూడదని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం కూడా పండ్ల పక్వానికి క్యాల్షియం కార్బైడ్ వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం పండ్ల పక్వానికి నిషేధిత క్యాల్షియం కార్బైడ్ వాడకూడదని ఆదేశాలు జారీచేసిన ఆ ఆదేశాలను అధికారులు తుంగలో తొక్కుతున్నారు. పోయిన సంవత్సరమే నిషేధిత క్యాల్షియం కార్బైడ్ జగిత్యాలలో దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. అధికారుల కండ్ల ముందే క్యాల్షియం కార్బైడ్ వ్యాపారం జరిగిన పట్టించుకోవడం లేదు. క్యాల్షియం కార్బైడ్ వాడకంపై కఠిన చట్టాలు ఉన్న, ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకుండా ఉన్నారు. క్యాల్షియం కార్బైడ్ తో మగాపెట్టిన పండ్లను తింటే ముఖ్యంగా క్యాన్సర్ రోగాలు, మరియు ఇతర అవయవాలు దెబ్బతింటుంది. నిషేధిత క్యాల్షియం కార్బైడ్ హైకోర్టు నిషేధించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇతర రాష్ట్రాలలో నిషేధిత క్యాల్షియం కార్బైడ్ పై ఉక్కుపాదం మోపుతుంటే తెలంగాణ లో మాత్రం చూసిచూడనట్లు ఉంటున్నారు. ముఖ్యంగా ఒక్క విషయం చెపుతాను క్యాల్షియం కార్బైడ్ తో మాగబెట్టిన ఏ పండ్లను కూడా ఏ దేశం కూడా వారి దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవు. ఒకవేళ దారితప్పి వచ్చిన అక్కడ కఠిన శిక్షలు ఉంటాయి. మరి మన దేశంలో ఇలా ఏమిటో. ఉంచాలి. నల్లబెల్లం పై ఉన్న ఆక్షలు కాల్షియం కార్బైడ్ కు కూడా వర్తింపచేసి, అధికారులు






ఇంకొక విషయం. మామిడి పండ్ల వ్యాపారులకు మామిడి పండ్ల పక్వానికి నిషేధిత క్యాల్షియం కార్బైడ్ వాడడం ఇష్టం లేకున్నా మరో ప్రత్యాన్నం లేని కారణంగా వాడుతున్నామని చెపుతున్నారు. ఇథిలీన్ పౌడర్/ గ్యాస్ వాడకం ఖర్చుతో కూడుకొన్నది కావడం కూడా మరో కారణం.

ఇప్పటికయిన ప్రభుత్వం అనుమతించిన వాటిని మాత్రమే, వ్యాపారులకు అందుబాటులో ఉంచితే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. తెలంగాణకే తలమానికంగా ఉండే జగిత్యాల మ్యాంగో మార్కెట్ ఇట్టి విషయంలో నవ్వులపాలు కాదా. నేను గత నెల క్రితమే ఇట్టి విషయం పై ఫుడ్ సేఫ్టీ కమిషనర్ హైదరాబాద్ గారికి పిర్యాదు కూడా చేశాను. ఇప్పటి వరకు నిషేధిత క్యాల్షియం కార్బైడ్ పై చర్యలు శూన్యం.ఇట్టి విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి వ్యాపారులకు అనుమతించిన రసాయనాల వివరాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో నిఘాపెట్టాలి.

అనారోగ్యకరమైన వాటిని వాడి మామిడిపళ్లను పండించడం వల్ల అనేక రోగాలు రావడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం నిషేదించిన కాల్షియం కార్బైడ్ కాకుండా, ఇథిలీన్ పౌడర్/ గ్యాస్ వాడి పండళ్ను పండించడం వల్ల కొంత వరకు ఆరోగ్య సమస్యలకు అడ్డుకట్టవేయవచ్చు. కానీ ఇప్పుడు మార్కెట్లో ఎక్కువగా కాల్షియం కార్బైడ్ నే వాడుతున్నట్లు అనేక మార్లు బయటపడింది. అధికారుల నిర్లక్ష్యం, వ్యాపారుల లాభాపేక్ష, ప్రజల ప్రాంలకు హాని కలిగించే అనేక రోగాలకు కారణం అవుతుంది. పళ్ళు కొనే ముందు ప్రజలు, వ్యాపారులను అడిగి మరి కోనాలి. అలాగే సీజన్ కు ముందే పళ్ళు మార్కెట్ లోకి రావడంతో, ఎంతో ఆశగా కొనాలనుకొనేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

బాస ప్రకాష్, సామాజిక కార్యకర్త.
జగిత్యాల. 9618635682

## అసోం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### శాంతిస్థాపన లక్ష్యంగా బీజేపీ కృషి

**క్యాన్సర్ ఆస్పత్రిని జాతికి అంకితం చేసిన ప్రధాని**

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్లనే గ్రోత్**

**అసోం పర్యటనలో ప్రధాని మోడీ**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



గౌహతి,ఏప్రిల్28: అసోం అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అసోంలో పర్యటనలో భాగంగా కర్బీ ఆంగ్లాంగ్ జిల్లా దిపులో శాంతి ఐక్యత, అభివృద్ధి పేరుతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆరోగ్య, విద్యా రంగానికి సంబంధించిన వెటర్నరీ కాలేజ్, డిగ్రీ కాలేజ్, అగ్రికల్చర్ కాలేజీ తదితర ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మోడీ.. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. అభివృద్ధి, నమ్మకమే తమ విధానమన్న ఆయన.. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. అసోంలోని 23 జిల్లాల్లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని తొలగించామని మోడీ చెప్పారు. ఈశాన్యంలో శాంతి భద్రతలు మెరుగుపడినందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అసోం మేఘాలయ మధ్య కుదిరిన ఒప్పందం ఇతరులను ప్రోత్సహించేలా ఉందని అభిప్రాయపడ్డారు. అసోం మెడికల్ కాలేజీ దిబ్రూఘర్ కు చేరుకున్న ప్రధాని నరేంద్రమోడీ క్యాన్సర్ ఆస్పత్రిని జాతికి అంకితం చేశారు. డిబ్రూఘర్ లోని ఖనికర్ మైదానంలో మరో ఏడు క్యాన్సర్ ఆస్పత్రులకు రతన్ టాటాతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు క్యాన్సర్ ఆస్పత్రులను ప్రారంభించిన మోడీ.. మరో ఏడు క్యాన్సర్ ఆస్పత్రులకు భూమి పూజ చేశారు. 2020లో బోడో ఒప్పందం శాశ్వత శాంతికి తలుపులు తెరిచాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అసోంలో పర్యటిస్తున్న మోడీ.. కర్బీ అంగ్లాంగ్ జిల్లాలోని డిఫు వద్ద శాంతి ఐక్యత, అభివృద్ధి ర్యాలీలో పాల్గొన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ స్ఫూర్తితో సరిహద్దు సమస్యలకు పరిష్కారం వెతుకుతున్నామన్నారు. అసోం, మేఘాలయ మధ్య జరిగిన ఒప్పందం ఇతర రాష్ట్రాలను కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి ప్రత్యేక అధికారాలు తొలగించామన్నారు. అక్కడ శాంతిభద్రతలు మెరుగైనందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కోవిడ్ నాలుగో దాడి పేరుతో అనవసరంగా ఎలాంటి ఆంక్షల్ని విధించరాదని, అవసరమైనంత వరకే నిబంధనలు ఉండాలని ప్రధాని మోదీ సూచించారు, ఆ మేరకు రాష్ట్రంలో చర్యలు తీసుకున్నామని సీఎం బసవరాజ బొమ్మై తెలిపారు. నివాస కార్యాలయమైన కృష్ణాలో విలేకరులతో మాట్లాడారు. ప్రధానితో జరిగిన సీఎంల వీడియో సమావేశంలో రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితి గురించి చర్చించాను. రాష్ట్రంలో కోవిడ్ పూర్తిగా నియంత్రణలో ఉంది. ఈ నెల 9 తరువాత బెంగళూరులో పాజిటివ్ రేటు పెరిగింది అని చెప్పారు.ప్రతిరోజు 30 వేల కోవిడ్ పరీక్షలు చేయాలని నిర్ణయించామన్నారు. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, న్యూజిలాండ్, సౌత్ కొరియా నుంచి వచ్చే వారిపై నిఘా పెట్టామన్నారు.

## కరోనా కేసులతో అప్రమత్తం అయిన రాష్ట్రాలు

మొదటిపేజీ తరువాయి..

యొక్క నాల్గవ వేవ్ భయం నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, కేరళ, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మాస్కు ధరించాలనే ఆదేశాలను తిరిగి తీసుకువచ్చాయి. ఢిల్లీలో మాస్క్ తప్పనిసరి చేస్తూ ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలు జారీ చేసింది.నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుందని డీడీఎంఏ తెలిపింది.కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రాజధాని లక్నో, ఆరు ఎన్‌సిఆర్ జిల్లాల్లోని బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు ఫేస్ మాస్క్ ధరించడాన్ని తప్పనిసరి చేసింది. హర్యానా ప్రభుత్వం జాతీయ రాజధాని ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో ముఖానికి మాస్క్ ధరించడం తప్పనిసరి చేసింది. గురుగ్రామ్‌లో గత కొన్ని రోజులుగా కొవిడ్ కేసుల పెరుగుదల దృష్ట్యా ఫరీదాబాద్, సోనిపట్, ఝుజ్జర్ జిల్లాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి అనిల్ విజ్ చెప్పారు.పంజాబ్ ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం తప్పనిసరి చేసింది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, పాఠశాలలు, కార్యాలయాలు, ఇతర ఇండోర్ సమావేశాలలో ప్రజలు ప్రత్యేకంగా మాస్కులు ధరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.కర్నాటక ప్రభుత్వం ఫేస్ మాస్కులు ధరించడం, సామాజిక దూరాన్ని కొనసాగించడం తప్పనిసరి చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో మాస్కులు ధరించడం తప్పనిసరి చేసింది. కేరళ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో మాస్కులను తప్పనిసరి చేసింది. అన్ని బహిరంగ ప్రదేశాల్లో ఫేస్ మాస్కులను తప్పనిసరి చేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గోవా రాష్ట్రంలో తాజాగా కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటంతో తాజాగా ప్రజలు మాస్కులు ధరించాలని గోవా సర్కారు ఆదేశాలు జారీ చేసింది.ఛత్తీస్ ఘడ్, ఛండీఘడ్, తెలంగాణ, మహా రాష్ట్రలలోనూ మాస్కు తప్పనిసరిగా ధరించాలని ఆయా రాష్ట్ర ఆరోగ్య శాఖల అధికారులు సూచించారు.

## నల్లగొండకు సీఎం వరాల జల్లు

మొదటిపేజీ తరువాయి..

అధికారులను ఆదేశించారు. అంతే గాకుండా నల్లగొండ నడిబొడ్డున ఉన్న పెద్ద గడియారం సెంటర్‌లో ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బీ అతిథి గృహం స్థానంలోనే అధునాతన సౌకర్యాలతో నాలుగు అంతస్థుల ఆర్ అండ్‌బీ వసతి గృహం నిర్మిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. దానికి తోడు నల్లగొండ-నాగార్జున సాగర్ రహదారిపై ఉన్న ఎస్ఎల్‌బీసీ కార్యాలయ ప్రాంగణంలో చీఫ్ ఇంజినీర్ కార్యాలయం నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. కాగా, సీఎం కేసీఆర్ ప్రకటనలతో జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**గుణాత్మక పాలన అంటే**

## కుటుంబ పాలనా..!

మొదటిపేజీ తరువాయి..

8 ఏళ్లుగా టీఆర్ఎస్ ఏం ఉద్ధరించిందో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఫెడరల్ ఫ్రంట్, థర్డ్ ఫ్రంట్, గుణాత్మక మార్పు అని కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. గుణాత్మకమైన పరిపాలన అంటే..కుటుంబ పాలనా? అని ప్రశ్నించారు. పుల్వామా సర్జికల్ స్ట్రయిక్స్ ఆధారాలు కోరిన వ్యక్తి దేశ సమగ్రత గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. గుణాత్మకమైన పరిపాలన అంటే ఏంటనేదానికి అర్థం చెబుతూ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి ఎలాంటి పదవులు ఉన్నా తమకు అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. ఫ్రంట్‌లు, టెంట్‌లు పెట్టుకోవచ్చని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి ఎలాంటి పదవులు ఉన్నా.. భాజపాకు అభ్యంతరం లేదని చురకలంటించారు. గుణాత్మకమైన పరిపాలన అంటే... కేసీఆర్ కుటుంబ పాలననా అని ప్రశ్నించారు. గుణాత్మకమైన పరిపాలన అంటే అవినీతీ పాలననా? అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ ఎనిమిదేళ్లు తెలంగాణను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారన్న ఆయన... గుణాత్మకమైన పరిపాలన అంటే కల్వకుంట్ల కుటుంబపాలననా అని నిలదీశారు. గుణాత్మకమైన పరిపాలన అంటే కేసీఆర్ అవినీతి పాలనా? గుణాత్మకమైన పరిపాలన అంటే అహంకారపూరితమైన పాలనా? గుణాత్మకమైన పరిపాలన అంటే ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అవకాశవాదన పాలననా? గుణాత్మకమైన పరిపాలన అంటే అప్పులు చేసే పాలనా? గుణాత్మకమైన పరిపాలన అంటే అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసేపాలననా? గుణాత్మకమైన పరిపాలన అంటే ఆఫీసు రాని పాలనా? గుణాత్మకమైన పరిపాలన అంటే నిజాం రాజ్యంలాంటి పాలననా? గుణాత్మకమైన పరిపాలన అంటే తండ్రి, కుమారుల పాలననా?అంటూ విమర్శలు సంధించారు.

## మాడభూషి శ్రీధర్ ను పరామర్శించిన వినోద్ కుమార్



హైదరాబాద్ ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) : అనారోగ్యంతో హైదబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్, లా ప్రొఫెసర్, ఆర్. టీ. ఐ. మాజీ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మహేంద్ర యూనివర్శిటీ లా విభాగం హెడ్ గా మాడభూషి శ్రీధర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అంతకు ముందు నల్సార్ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం లా ప్రొఫెసర్ గా, ఆ తర్వాత బెన్నెట్ లా యూనివ్సిటీలో డీన్ గా బాధ్యతలు నిర్వహించారు.రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో శ్రీధర్ ను కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు.

## టీఆర్ఎస్‌లో కలకలం రేపుతున్న ఎమ్మెల్సీ వ్యాఖ్యలు

**పోలీస్ అధికారిని దుర్భాషలాడడంపై సర్వత్రా నిరసనలు**

**తనపై దుర్భాషలాడినందుకే కేసు పెట్టానన్న సీఐ**

**ఎలాంటి విచారణకైనా సిద్దమన్న మహేందర్ రెడ్డి**

తాండూరు,ఏప్రిల్28: టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వ్యవహారం ఇప్పుడు పార్టీలో కలకలంరేపుతోంది. ఆయన ఓ పోలీస్ అధికారని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తనపై అసభ్య పదజాలంతో దూషించారని తాండూరు సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. నాకు చాలా బాధేసింది. తనపై చేసిన వ్యాఖ్యాలు పై నేను ఫిర్యాదు చేశాను. కేసు నమోదు చేశారు, ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తారు. నేను ఇసుక మాఫియాకు, రౌడీ షీటర్లకు కొమ్ము కాస్తున్నట్లు ఆరోపణలలో వాస్తవం లేదు. రౌడీ షీటర్లకు కొమ్ము కాస్తున్నట్లు వస్తున్న ఆరోపణలపై వారి పేర్లు బయట పెట్టాలి. నేను లాంగ్ లీవ్‌లో వెళ్ళినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం, నేను ఆన్ డ్యూటీలోనే ఉన్నాను అంటూ సీఐ రాజేందర్ రెడ్డి వెల్లడించారు. అయితే తాండూరు టౌన్ సీఐ రాజేందర్‌రెడ్డిని దూషించిన కేసులో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి వివరణ ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఆ ఆడియో తనది కాదని... ఈ విషయంలో కోర్టులో తేల్చుకుంటానని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇదంతా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేయిస్తున్నారని ఆరోపించారు. పోలీసులను నోటీసు ఇవ్వమనండి... విచారణను ఎదుర్కొంటా అని తెలిపారు. రోహిత్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ మండిపడ్డారు. తాండూరు పట్టణంలో జరిగిన భావిగి భద్రేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమంలో తన ముందు రౌడీ షీటర్లు వచ్చి ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చిందని, అక్కడికి ఇద్దరు రౌడీ షీటర్లు వచ్చారని తెలిపారు. ఈ విషయంలో రూరల్, టౌన్ సీఐతో మాట్లాడినట్లు చెప్పారు. పోలీసులు అంటే తనకు గౌరవం ఉందన్నారు. అధికారులు అంతా తాండూరు రావాలని కోరుకుంటారని అన్నారు. పోలీసులతో చాలా బాగుంటానని పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఫోన్ లో బండ బూతులు తిట్టడంతో మనస్తాపం చెందిన తాండూరు సీఐ రాజేందర్ రెడ్డి రెండు రోజులుగా ఉన్నతాధికారులకు అందుబాటులో లేరు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. సీఐ ఫిర్యాదుతో ఎమ్మెల్సీపై తాండూర్ టౌన్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఎమ్మెల్సీ కామెంట్స్ పై పోలీస్ అధికారుల సంఘం కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. జాతర సందర్భంగా జరిగిన వ్యవహారంలో బుధవారం సీఐకి మహేందర్‌రెడ్డి ఫోన్ చేసి బండ బూతులు తిట్టారు. దమ్ముంటే కేసు పెట్టుకో అంటూ సవాల్ చేశారు. ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో సీఐ తాను డ్యూటీ చేస్తున్న స్టేషన్‌లోనే పట్నం మహేందర్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీపై 353, 504, 506 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ తీరును పోలీసు అధికారుల సంఘం





అధ్యక్షుడు వై.గోపిరెడ్డి ఖండించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహేందర్ రెడ్డి తీరును ఖండిస్తూ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మద్దతుదారులు బుధవారం రాత్రి తాండూరులో ఆందోళనలు చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన పైలట్ రోహిత్ రెడ్డి చేతిలో పట్నం మహేందర్ రెడ్డి ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పైలెట్ రోహిత్ రెడ్డి అధికార టీఆర్ఎస్ లో చేరారు. అప్పటి నుంచి ఈ ఇద్దరు నేతల మధ్య వర్గ పోరు నెలకొంది.

## ఉద్దేశ్యపూర్వకంగానే మహేందర్‌రెడ్డి ఆరోపణలు

**రాజకీయంగా దెబ్బతీయాలన్న కుట్రలో భాగం**

**తాండూరు టిక్కెట్ తనకే వస్తుందన్న రోహిత్**

**తన వల్లనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని వ్యాఖ్య**

హైదరాబాద్,ఏప్రిల్28: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన వివరాలు మంత్రి కెటిఆర్‌కు వివరించారు. కెటిఆర్‌ను కలసి తాజా వివాదంపై సమచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తానెంటో తన నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. గతంలో చాలాసార్లు ఇలాంటి వివాదాలు వచ్చాయన్నారు. విషయం సీఎం దృష్టికి, కేటీఆర్ దృష్టికి వెళ్ళిందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తాండూరు టికెట్ తనదేనని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసులను బూతులు తిట్టిన కేసులో తప్పు ఎవరిదో త్వరలో తేలుతుందన్నారు. తాను రౌడీ షీటర్లను పెంచి పోషిస్తున్నానడం అవాస్తవమన్నారు. దమ్ముంటే మహేందర్ రెడ్డి నిరూపించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. ఎవరు చేస్తున్నారో స్థానిక ప్రజలకు తెలుసన్నారు. మొత్తంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఢీ అంటే ఢీ అంటున్నారు. అధిష్టానం ఆశీస్సులు తనకే ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లోనూ తాండూరు టిక్కెట్ తనదేనంటూ కుండబద్దలు కొట్టారు. ప్రస్టేషన్ లో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి.. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులపై నోరు పారేసుకోవడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. పట్నం మహేందర్ రెడ్డి కామెంట్స్ కు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ తన పని తీరు పట్ల చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి తాండూరులో చాలా అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. అధిష్టానం ఆశీస్సులు తనకే ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ తనకే దక్కుతుందని పైలెట్ రోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిట్టింగులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇస్తామని గతంలో మంత్రి కేటీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలలో తనకే పాజిటివ్ రెస్పాన్స్ ఉన్నప్పుడు పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించడం ఎంత వరకు కరెక్టని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయించానని.. టీఆర్ఎస్ అధిష్టానానికి కావాల్సింది గెలుపు గుర్రాలని మహేందర్‌రెడ్డికి చురకలంటిం చారు. నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల సీఎం కేసీఆర్ తనను ఎన్నోసార్లు అభినందించిన విషయాన్ని పైలెట్ ప్రస్తావించారు. నియోజకవర్గంలో గొడవలు చేస్తుంది ఎవరో ప్రజలకు తెలుసని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పోలీసు అధికారులపై నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదని, బూతు పదాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రస్టేషన్ లో తనపై ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. ఈ అంశాన్ని త్వరలోనే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలో ఏ ఒక్క సర్పంచ్ ను వేధించలేదని, సీఐను తిట్టిన అంశాన్ని పక్కదారి పట్టించేందుకే పట్నం మహేందర్ రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. శనివారం తాండూరులో భావిగి భద్రేశ్వర స్వామి జాతరలో తన పక్కన రౌడీషీటర్లు ఎవరూ లేరన్నారు. తాండూరు అభివృద్ధే తన లక్ష్యమని చెప్పిన పైలెట్ పట్నం మహేందర్ రెడ్డి పార్టీ మారే విషయం తనకు తెలియదని చెప్పారు. తమ మధ్య ఉన్న విభేదాలపై గతంలోనే చాలాసార్లు జిల్లా మంత్రి సమక్షంలో చర్చలు జరిగాయని రోహిత్ రెడ్డి చెప్పారు. మహేందర్ రెడ్డి తన ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సీఐను తిట్టలేదని ఎమ్మెల్సీ చెప్పిన మాటల్లో నిజం లేదని, విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. తాండూరులో తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని, హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో మాత్రమే ఉన్నాయని పైలెట్ స్పష్టం చేశారు.





జగిత్యాల్ జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న మామిడి పంట. ఈసారి అంతంత మాత్రంగానే ఉన్నపంట, భారీ వర్షానికి మామిడి కాయలు నేలరాలాయి. భారీ నష్టం వాటిల్లిందని వాపోయిన మామిడి రైతులు.

## వినియోగదారుల చట్టం - ఆచరణాత్మకతపై సదస్సు

పటాన్ చెరువు ఏప్రిల్ 28 (ప్రజామంటలు) :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో 'వినియోగదారుల చట్టం–ఆచరణాత్మక విధానం', అనే అంశంపై పై సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు శ్రీమతి కస్తూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ....నూతన వినియోగదారుల చట్టం ఏ విధంగా గత చట్టాలకి మెరుగైనదో తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది ఇది కూన వేణు ఆత్మీయ అతిథిగా



పాల్గొంటూ అసత్యపు వ్యాపార ప్రకటనలను ఏ విధంగా వినియోగదారుల చట్టం కట్టడి చేస్తుందో వివరించారు. కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ వీరేందర్ ప్రతి మనిషి పుట్టిన కానుంచి వినియోగదారుడే అని అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ అల్లం రెడ్డి గారు వినియోగదారుత్వం అనేది ఒక ఉద్యమంగా ప్రతి విద్యార్థి గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాజిరెడ్డి, సీనియర్ అధ్యాపకులు రవీందర్, నందిని, డాక్టర్ శ్రీనివాసరావు మరియు డాక్టర్ జానా రెడ్డి పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు

జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు వారికి అవసరమయ్యే



పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎడవెల్లి క్రిష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన ఈ విషయం జనగామలో వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులు కోరిన పుస్తకాలను వెంటనే అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తుల కూడా ఇదే విధంగా కోరిన పుస్తకాలను నోటిఫికేషన్లు పూర్తి అయ్యేంత వరకు అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని కృష్ణారెడ్డి కోరారు.

## లైబ్రరీ ఆవరణలో పేరుకుపోయిన చెత్త నిల్వలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని ఫిలోమినా స్కూల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ గ్రంధాలయం రోడ్డులో చెత్త, చెదారం నెల రోజులుగా పేరుకొని పోవడంతో ఈ ప్రాంతమంతా కంపు కొడుతుందని స్థానికులు



వాపోతున్నారు. దోమలు బాగా పెరిగిపోయాయని, లైబ్రరీకి వచ్చే పాఠకులు చెత్త వలన వస్తున్న దుర్వాసన భరించలేక పోతున్నారని వారు వాపోయారు. కొందరు అక్కడనే బహిర్భుమికి వెళ్తుండటంతో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. అలాగే లైబ్రరీ ముందు ఉన్న చెట్లు బాగా పెరిగిపోవడంతో లైబ్రరీ బిల్డింగ్ కనిపించడం లేదని, బాగా పెరిగిన కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. సంబందిత జీ.హెచ్.ఎమ్.సీ. అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు): జగిత్యాల తెరాస విద్యార్థి నాయకులు బోగోజీ ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రంగా, ఉపవాస దీక్ష తో కొనసాగిస్తారని, తెరాస ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, తెరాస ప్రభుత్వ హయాంలో మైనారిటీ ఓవర్సీస్ విద్య కోసం 20 లక్షల ఇస్తున్నారని, రాష్ట్రంలో హిందూ ముస్లిం సోదర భావం తో ఉంటారని, శాంతి భద్రతల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లనే రాష్ట్రానికి వేల కోట్లలో విదేశీ కంపెనీలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెడుతున్నారని, శాంతి భద్రతలు లేకుంటే సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జుబాయ్, మహమ్మద్, గుండి ఇమామ్నా బాయ్, చాంద్ బాయ్, సల్మాన్, తెరాస నాయకులు ఆడెపు సత్యం, చేని అనిల్, సుభాష్ పాల్గొన్నారు.



# విస్తరాకుల ప్రాజెక్టు ద్వారా విస్తృత ప్రయోజనాలు

**జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** విస్తరాకుల ప్రాజెక్టుల వల్ల విస్తృతంగా ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 43 వ వార్డులో శ్రీ లలిత లీఫ్ ప్లేట్స్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకం కింద మోదుగ, అడ్డాకుల, చెరుకుగుజ్జుతో విస్తరాకులు టిఫిన్ ప్లేట్లు స్పోర్లు, స్పూన్లు తయారుచేసే ప్లాంటేషన్ గురువారం



ప్రారంభించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ.... పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడం లో భాగంగా ప్రకృతి సిద్ధంగా లభించే ఆకులైన మోదుగ, అడ్డాకుల, చెరుకు గుజ్జు లాంటి వాటితో పర్యావరణ కు ఎలాంటి విఘాతం కలగకుండా బహుళ ప్రయోజనాల వస్తువుల ఉత్పత్తుల తో పాటు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నిర్వహణకు ముందుకు వచ్చిన శ్రీ లలిత లీఫ్ ప్లేట్స్ తయారీ మహిళా గ్రూపును చైర్పర్సన్ అభినందించారు. ప్రకృతి సిద్ధంగా లభించే ఆకులతో చేసిన విస్తర్లే కాకుండా మట్టితో తయారు చేసిన గ్లాసులు, కప్పులు తయారీతో ప్లాస్టిక్ వినియోగం తగ్గడమే కాకుండా మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా సమాఖ్య లో 10 నుండి 12 గ్రూపులు ఉంటాయని ఒక వార్డుకు ఒక సమాఖ్య ఒక్కో వార్డులో రెండు కూడా ఉంటాయని అన్నారు. ప్రస్తుతం వీటి లో 24 వేల సభ్యత్వాలు ఉన్నాయని గుర్తు చేశారు. సభ్యత్వం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారిని నూతన ఆవిష్కరణల దిశగా ప్రయత్నిస్తున్నామని ఇప్పటికే దానిలో భాగంగా పెన్సిల్ మిషన్, బ్యూటీ పార్లర్ మిషన్, వెదురు బుట్టలు అల్లడం లాంటి వివిధ రకాల ఆలోచనలతో మహిళలు సాధికారత వైపు అడుగులు వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడం గొప్ప విషయమన్నారు. ప్లాస్టిక్ వస్తువులు అమ్మే వారు వాటికి ప్రత్యామ్నాయం చూపించాలని అడుగుతున్నారని అన్నారు.మహిళా సమాఖ్యలు కుటీర పరిశ్రమలలో చేసిన ఉత్పత్తులను వినియోగంలోకి వచ్చేలా సమాఖ్యలకు వ్యాపారస్థులు సహకరించాలని ఆమె కోరారు. దీంతో పట్టణంలో ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందని పర్యావరణం సమతుల్యతతో ఆరోగ్యకరమైన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఆకులతో చేసిన వస్తువుల వినియోగం తర్వాత నశ్వరముతో వర్మీ కాంపోస్ట్ గా తయారు చేసి వినయోగించ వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ లు సిరికొండ. పద్మ, బద్దం లత, పిరదోసు తరునం, కమీషనర్ స్వరూపరాణి, సానిటరీ ఇన్స్పెక్టర్, టీఎంసి. రజిత మహిళ సభ్యురాల్లు పాల్గొన్నారు.

# మునగసాగు ద్వారా బహుళ ప్రయోజనాలు

### మునగసాగులో సాంకేతికత వ్యాప్తిపై అవగాహన సదస్సు

**గన్నేరువరం ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** మునగసాగు ద్వారా వైద్యపరమైన లాభాలు ఉంటాయని నాబార్డ్ అధికారి





పి. మనోహర్ రెడ్డి అన్నారు. జాతీయ వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి బ్యాంకు "నా బార్డ్" సహకారంతో జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో మండలంలోని గన్నేరువరం రైతు వేదికలో మునగసాగు సాంకేతికత వ్యాప్తి, మునగ ఆకుల ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరైన నాబార్డ్ కరీంనగర్ జిల్లా నాబార్డ్ అధికారి పి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునగసాగు కోసం పైలెట్ ప్రాజెక్టుగా గన్నేరువరం మండలంలోని గోపాలపూర్ తోపాటు కాసింపేట, మైలారం, గన్నేరువరం, సాంబయ్య పల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. మునగసాగు ద్వారా బహుళ ప్రయోజనాలు వైద్యపరమైన లాభాలు పొందవచ్చును అన్నారు మునగ చెట్టు వేరు నుండి ఆకు వరకు అన్ని ఉపయోగాలే పోషకాలు కూడా ఎక్కువే సులువుగా పెంచే తొందరగా పెరిగే మొక్కల్లో ఇది ఒకటి మునగ కాయలే కాకుండా ఆకులు కూడా చాలా బలమైన ఆహారం బ్యాక్టీరియా, శిలీంధ్ర, కీటక సంహారిగా ఉపయోగిస్తారు ఎరువుగా కూడా ఉపయోగిస్తారు. వేర్లు, ఆకులు, కాయలు, విత్తనాలు, వైద్యంలో ఉపయోగిస్తారు. ఇటీవల జరిగిన ప్రయోగాల పరిశోధనల ఫలితంగా తక్కువ వ్యయంతో మునగ విత్తనాలతో నీటిలోని బ్యాక్టీరియా నిర్మూలించి నీటిని శుద్ది చేయొచ్చు అని తెలిపారు మునగసాగులో అంతర పంటలుగా అలసంద, బెండ, వంగ గోరుచిక్కుడు, ప్రేంచిచిక్కుడు మొదలగు కూరగాయలను మరియు ఆకు కూరలను వేసుకుని అధిక లాభాలు సాధించవచ్చు అని తెలిపారు. మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన కూడా మైలారం గ్రామంలో ఎర్పాటు చేస్తామని తెలిపారు. అగ్రికల్చరల్ ఏఓ కిరణ్ మయి మాట్లాడుతూ మునగ పువ్వులు, ఆకులు, చిగుళ్ళు, కూరగా వండుకుని తింటే కీళ్ళ జబ్బులు రావు, రక్త హీనత తగ్గి హిమోగ్లోబిన్ శాతం పెరిగి ఆరోగ్యాన్ని పెంచుతుంది అని తెలిపారు. కే వి కే శాస్త్రవేత్త జి. వేణుగోపాల్ మాట్లాడుతూ.... మునగ సాగు తో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. దీనిలో ఆకు మొదలుకొని వరకు అన్ని ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. వీటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి బ్రాండింగ్ చేసి మార్కెట్లో మునగ పొడర్ను అమ్మ వచ్చును అని తెలిపారు. దీంతోపాటు పీకే అనే వైరైటీ గల పీకే వైరైటీ గల మొక్కలు అధిక ఆదాయాన్ని ఇస్తాయి 10 గంటల మునగ సాగుకు 112 మొక్కలు పడతాయి ఒక్క మొక్క ఒక సంవత్సరానికి 250 ఇస్తుంది దీనితోపాటు ఎనిమిది కిలోల నుండి ఒక కిలో వెండి పౌడర్ను తయారు చేయవచ్చును. దీన్ని సోలార్ డ్రైయర్ ఈ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక ఎంపికలో భాగంగా నాబార్డు ద్వారా మొక్కలు మల్చింగ్ షీట్స్ పిరమిడ్ డ్రాప్స్ మరియు సేంద్రియ ఎరువులు వేపనూనె వర్మీ కంపోస్ట్ దీనితోపాటు క్షేత్ర పర్యటన మునగ తోట సాగు పైన అందించడం జరుగుతుంది అని హార్టికల్చర్ ఆఫీసర్ స్వాతి తెలిపారు. రైతుల అదృష్టం రైతు ఈ చక్కని అవకాశం సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి పి. సంపత్ కుమార్, గ్రామ సర్పంచ్ లక్ష్మీ లక్ష్మణ్, మరియు వైస్ ఎంపీపీ సప్నా సుధాకర్, ఫ్యాక్స్ డైరెక్టర్ కాసిం పేట సర్పంచ్ వెంకన్న, ఏఈఓలు ప్రశాంత్ మరియు రైతులు ఆదర్శ రైతు మైలారం మహిళా రైతు ముత్యాల రజినీ రెడ్డితో పాటు జనవికాస సంస్థ ప్రతినిధులు రాజు, కాసిం పేట మైలారం గన్నేరువరం గ్రామాల రైతులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ళ దొంగల అరెస్టు

### కోరుట్ల పోలీసులను అభినందించిన జిల్లా అదనపు సూపరింటెండెంట్

**జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీసు స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్ రూపేష్ మాట్లాడుతూ.... కొద్ది నెలల నుండి కోరుట్ల



పరిసరాలలో వరుస మోటార్ సైకిల్ దొంగతనానికి గురవుతుండగా దీనిని సీరియస్ గా తీసుకున్న కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు సబ్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ సతీష్ జి శ్యామ్ రాజు ఇబ్బంది విజయ్ ఎల్లయ్య శ్రీధర్ రాజేష్ సంతోష్ సత్తయ్య వినోద్ లు రెండు టీములుగా ఏర్పడి వరుస దొంగతనాలకు పాల్పడుతూ మోటార్ సైకిళ్ల దొంగతనానికి పాల్పడుతున్నా ముఠాకు చెందిన ముఖ్యమైన వ్యక్తి నాగరాజు (21) సంవత్సరాలు మెట్పల్లి ప్రస్తుతం యూసుఫ్ నగర్ కు చెందిన అతను మొదట తానొక్కడే మోటార్సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతూ తనతోపాటు కోరుట్ల పట్టణానికి చెందిన ఇద్దరు మైనర్ బాలురలను తాను దొంగిలించే దొంగతనాల్లో వారిని భాగస్వామ్యం చేసి వారు ముగ్గురూ కలిసి సుమారు 40 కిపైగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడినారు. వీరు ముగ్గురు కలిసి వారి ఖర్చులకు విలాసాలకు డబ్బుల గురించి వీరు నేరాలకు పాల్పడినారు. మీరు జగిత్యాల కరీంనగర్ నిజామాబాద్ సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో బస్టాండ్ ప్రాంతంలో పార్కు చేసిన మోటార్ సైకిళ్ళను వారి వద్ద గల డూప్లికేట్ తాళాల ద్వారా మోటార్ సైకిళ్లను దొంగిలించుకుని పోయేవారు. హైవే రోడ్డు పక్కన నిలిపిన జాతర నందు పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ళనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడినారు. వీరు దొంగిలించిన మోటార్ సైకిళ్ళనే స్థానిక కోరుట్ల పట్టణానికి చెందిన ఒక హోటల్ యజమాని ఎం.డి. ఫజల్ నకు ఆర్ మోటార్ సైకిళ్లను అమ్మినట్లుగా, అంతేకాకుండా షేక్ నసీర్ అనే స్క్రాప్ దుకాణం యజమానికి సుమారు 11 మోటార్ సైకిళ్ళు నమ్మినట్లుగా నిందితులు అంగీకరించారు.

తేదీ 27- 4- 2022 న వీరు ముగ్గురిని కోరుట్ల శివారులోని కేరళ హై స్కూల్ ప్రక్కన గల మైదానం నందు ఒక మోటార్ సైకిల్ యుక్తంగా అనుమానాస్పదంగా కనిపించగా వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు దొంగతనాలకు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. పై నిందితుల వద్దనుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో ఖరీదైన బుల్లెట్, పల్సర్, బజాజ్ బైక్ అనేక ఇతర కంపెనీలకు చెందిన ద్విచక్ర వాహనాలు కలవు. వీటి మొత్తం విలువ సుమారు 25 లక్షల వరకు ఉంటుంది. ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడానికి మెట్పల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు సబ్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ సతీష్, జి. శ్యామ్ రాజు, సిబ్బంది విజయ్, ఎల్లయ్య, శ్రీధర్, వినోద్, సత్తయ్య, సంతోష్, రాజేష్ లను భారీ మొత్తంలో మోటార్ సైకిళ్లను స్వాదిన పరుచుకున్నందుకు సిబ్బందిని జగిత్యాల జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్ రూపేష్ జగిత్యాల జిల్లా పోలీసు పక్షాన అభినందించారు.

# వరి వేయని రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**మల్యాల ఏప్రిల్ 28 (ప్రజా మంటలు):** 'వరి వేస్తే ఉరే' నన్న ప్రభుత్వ ప్రచారంతో తెలంగాణలో సగం మంది రైతులు వరి పంట సాగు చేయలేదని వారికి ప్రభుత్వం ఎకరానికి 10వేల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఉచిత ఎరువు ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు రుణమాఫీ అందలేదని ప్రతి రైతుకు రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మల్యాల బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో మల్యాల ఎక్రోస్ద్ వద్ద గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి యాదవ్, ఎంపీటీసీ 3 రాచర్ల రమేష్, నాయకులు మల్లేశం, కెల్లటి రమేష్, శ్రీనివాస్, ప్రసాద్, సురేష్, సాయి తేజ, శ్రీకాంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, చక్రం గౌడ్, గంగారాం, మధు తదితరులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి లో ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మంజులారెడ్డి

**అక్కనపేట ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, అనంతరం ఆలయ కమిటీ మరియు గ్రామస్తులతో కలిసి జాతర నిర్మాణ ఏర్పాటుపై చర్చించారు. మంజులరెడ్డి మాట్లాడుతూ.... నన్ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు కి



కులపెద్దలకి, గ్రామస్తులకి పేరు పేరునా ధన్యవాదములు తెలియచేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం బాగుంది అని ఆ తల్లి జాతర వైభవంగా జరపాలని, నా వంతుగా సహాయం అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కుల పెద్దలు, గ్రామస్తులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెరాస జెండా గద్దె కూల్చిన గుర్తు తెలియని వ్యక్తులు

### మండి పడుతున్న తెరాస నేతలు : పోలీసులకు ఫిర్యాదు

**జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** తెరాస ఆవిర్భావ వేడుకలో జెండా ఎగరేసి పండగను జరుపుకొన్నామనే సంతోషాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కొద్దికాలం పాటు జరుపుకోనియ్యని సంఘటన జగిత్యాల పట్టణంలో నెలకొంది. జగిత్యాల పట్టణములోని ఒకటవ వార్డులో విజయపురిలోని దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద మంగళవారం తెరాస నేతలు, శ్రేణులు తెరాస జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు వైభవంగా జరిగిన తెరాస జెండా



పండుగతో జీర్ణించుకోలేని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గత రాత్రి జెండా గద్దెను కూల్చి వేశారని, ఇదెక్కడి అన్యాయమని ఆ వార్డు తెరాస కౌన్సిలర్ కూసరి అనిల్ ఆవేదనతో అన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వమే ఉంది, స్థానిక తెరాస ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఉండగా ఇంతటి దారుణానికి ఓడిగట్టడం బాధాకరమన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని వారిపై చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదని కూసరి అనిల్ అన్నారు. ఆయన వెంట తెరాస శ్రేణులు ఉన్నారు.

## చెన్నమనేని ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మెట్ పల్లి 28 ఏప్రిల్ (ప్రజామంటలు):** మెట్ పల్లి చెన్నమనేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అంగడి బజార్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ... కోరుట్ల నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చడానికి ముందుకొచ్చిన చెన్నమనేని శ్రీనివాసరావు కోరుట్ల నియోజకవర్గం





నాలుగు మండలాల్లో 70 గ్రామాల్లో వినూత్న రీతిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నారు. అలాగే మేడిపల్లి మండలం లో కూడా ఈ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చల్లని మినరల్ వాటర్ ను ఏర్పాటు చేస్తూ మెట్ పల్లి పట్టణంలో దాదాపు ఐదు సెంటర్లలో ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పలు గ్రామాల నుండి పట్టణానికి వచ్చిన ప్రజలు దారి వెంట వెళ్లే పాదచారులు కాయగూరలు అమ్మేవారు పాదచారులకు, పట్టణ ప్రజలకు, గ్రామస్తులకు దాహాన్ని తీరుస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న చెన్నమనేని శ్రీనివాస్ని నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఆయన అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నారు ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ చెట్ల పెల్లి మీనా, సుఖేందర్ గౌడ్, కంభంపాటీ కిరణ్, దొంతుల లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, రామకృష్ణ, చెన్న నరహరి, చెన్నమనేని ప్రవీణ్ రావు, ఎంబేరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యల పరిష్కారానికై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**హుస్నాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3,289 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో నాయకులు, కే శివకుమార్, మాట్లాడుతూ.... యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టాలని మెడికల్ కౌన్సిలింగ్ లో సీట్ల బ్యాక్ దందాపై సిబిఐ విచారణ జరిపించాలని యాప్ ఆఫ్ రౌండ్ లో పాల్గొని సీట్లు నష్టపోయిన విద్యార్థులకు మెడికల్ కౌన్సిల్





ఆఫ్ ఇండియా సూచన మేరకు సీట్లు కేటాయించాలని సంక్షేమ గురుకుల మైనారిటీ వసతిగృహాల్లో తరచు ప్రమాదాలు మౌలిక వసతులతో హాస్టల్స్ లో నెలకొన్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థికి ప్రభుత్వం కేటాయించే రోజువారి బడ్జెట్ 30 నుండి 50 రూపాయలకు పెంచాలని రాష్ట్రంలో అమాయక ప్రజలపై పోలీసులు అధికార పార్టీ ఆగడాలను అరికట్టాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్, రాజు, కిరణ్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు పాసులు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** నేడు 29 శుక్రవారం ఎల్.బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సంబందించిన ఎంట్రీ పాస్ లను గురువారం డివిజన్ తెరాస సీనియర్ నాయకుడు కుర్మ లక్ష్మీపతి ముస్లిం సోదరులకు అందచేశారు. బన్సీలాల్ పేట కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు మైనార్టీ సోదరులకు పాస్ లను అందచేసి, ఇఫ్తార్ విందుకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనార్టీ కమిటీ నాయకులు అన్వర్, అబ్బాస్, డివిజన్ పార్టీ నాయకులు నాగభూషణం, మురళీకృష్ణ, మహేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో 'అన్నోన్ వాహనాల' బహిరంగ వేలం

**హుస్నాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిల్లో అన్నోన్ (అన్ క్లైమెడ్/ అబాండెడ్ వెహికిల్స్) వాహనాలను, పోలీస్ కమిషనర్ బహిరంగ వేలానికి నియమించిన కమిటీ ఆధ్వర్యంలో తేదీ: 29-04-2022 (శుక్రవారం) ఉదయం సమయం 10.30 గంటలకు సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో బహిరంగ వేలం పాట వేయబడును అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు, వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు (కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం పొందినది) మరియు ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరు. ఇతర వివరాల గురించి రిజర్వ్ ఇన్స్పెక్టర్ దరణి కుమార్ 9000838363, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, 8333998690 అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్ 7901640465 నెంబర్లను సంప్రదించగలరు.



## నర్సాపూర్ గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ సర్వే

**ములుగు ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా భవన్స్ వివేకానంద కాలేజీ, ఎన్.ఎస్.ఎస్ శాఖ అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని నర్సాపూర్ గ్రామాన్ని ఎన్నిక చేసుకుని ఇల్లు ఇల్లు








తిరిగి సామాజిక స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 150 పై చిలుకూ కుటుంబాలు వివరాలు, వ్యక్తిగత విషయాలను అడిగి నమోదు చేసుకున్నారు. గ్రామ ప్రజల భౌగోళిక, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ ప్రత్యక్షంగా అడిగి మరి తెలుసుకున్నారు. సర్వే అధ్యయనంలో గుర్తించిన పలు సమస్యలను గ్రామ సర్పంచ్ మల్లేష్ మరియు ఎంపీటీసీ నవ్యశ్రీ రాజేందర్ రెడ్డి తో గ్రామ సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ని ఆయన అభినందించారు. ఈ సర్వేలో వాలంటీర్స్ ఉత్సాహ భరితమైన వాతావరణంలో కలసికట్టుగా నిర్వహించారు. గ్రామస్తులను అడిగిన వివరాలకు సానుకూలంగా స్పందించి సంపూర్ణంగా సహకరించారని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి. శ్రీనివాస తెలిపారు. ఈ సర్వే లో 40 మందికి పైగా వాలంటీర్లకు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ గ్రామస్థుల తరపున అందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

## ఆటోపై చెట్టు పడి ప్రయాణికులకు గాయాలు

### సహాయక చర్యలు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణం గొల్లపల్లి రోడ్డున దీప్తి కంటి ఆసుపత్రి ముందు గురువారం సాయంత్రం ఈదురు గాలి వానతో చెట్టు




విరిగి ఆటో పై పడడముతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు జాబితాపూర్ కు చెందిన వారికి గాయ్యాలయ్యాయి. కాగా సమాచారం అందిన వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్, కమీషనర్ స్వరూప రాణి హుటాహుటిన ఘటన స్థలం చేరుకొని సిబ్బందితో విరిగి పడిన చెట్టును తొలగించడముతో ట్రాఫిక్ లైన్ క్లియర్ అయింది. విరిగిన చెట్టు కరెంటు వైర్ల పై ఆగడముతో ప్రమాదం తప్పింది.

## బోయిగూడ పీహెచ్సీ డాక్టర్‌గా సుమధుర హాసిని

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని బోయిగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ సుమధుర హాసిని నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన డా. ఆశాజ్యోతి బదిలీ కావడంతో ఆమె స్థానంలో డాక్టర్ సుమధుర హాసిని ఛార్జీ తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... పీ. హెచ్.సీ. లో కోవిడ్ వ్యాక్సిన్ ఇస్తున్నామని, అలాగే కోవిడ్ టెస్టులు కూడ చేస్తున్నామని తెలిపారు. కోవిడ్ వైరస్ ఇంకా పూర్తిగా తొలగిపోనందున ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



మాస్కు, శానిటైజర్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## మే 1న తాటికొండ లక్ష్మమ్మ స్మారక అవార్డుల ప్రధానోత్సవం

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** రాగసుధ జానపద సాంస్కృతిక కళా సంస్థ 14వ వార్షికోత్సవం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య మాతృమూర్తి కీర్తిశేషులు తాటికొండ లక్ష్మమ్మ స్మారక కళారత్న 2022 అవార్డులను మే 1న స్టేషన్ ఘనపూర్ లో ఇవ్వనున్నట్లు జనగామ రాగసుధ జానపద సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు గజవెల్లి ప్రతాప్ తెలిపారు.

నియోజకవర్గ కేంద్రంలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ వస్తున్నారని తెలిపారు. 33 జిల్లాల్లో జిల్లాకి ఒకరు చొప్పున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ, జానపద, నిరుద్యోగ, వృత్తి కళాకారులకు ఈ అవార్డు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక,మండల, జిల్లా ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, 500 మంది కవులు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కళాకారులకి జ్ఞాపికలు అందజేస్తామని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతాప్ పిలుపునిచ్చారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

ఎనిమిది గంటల పనిదినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు "మే డే". కష్టజీవులకు ఎంతో ఉత్తేజ పూరితమైన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం. నెత్తుటి జెండాలు ఎగిరిన రోజు "మే డే".

19వ శతాబ్దం పారిశ్రామిక విప్లవాల కాలం. తమ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల కోసం భూస్వాముల భూముల్లో కట్టు బానిసలుగా ఉన్న శ్రమజీవులను భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసేందుకు, శ్రమ జీవులకు ఆయుధాలు ఇచ్చి తమ అవసరాల కోసం భూస్వామ్య వ్యవస్థను బద్దలు కొట్టించిన పారిశ్రామిక యాజమాన్యం, కార్మికులను యంత్రంలో యంత్రాన్ని చేసింది. పని గంటలు లేవు, హక్కులు లేవు, రోజుకు ఎనిమిది గంటలకు పైగా పని. పిల్లలకు తండ్రి ముఖం తెలియదు. తండ్రి ముఖం పిల్లలకు తెలియదు. ఉదయం నాలుగు గంటలకు ముందే పనిలోకి వెళ్లిన కార్మికులు అర్ధరాత్రి దాటిన తర్వాత ఎప్పుడు ఇంటికి వస్తారో తెలియని రోజులు.చేస్తున్న పనిలో పని భారంతో చచ్చిన వారి సంఖ్య వందలు వేలు లక్షలు.

సంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య ఎనిమిది గంటల పని దినం కోసం నడుం కట్టింది. అమెరికా ప్రభుత్వానికి రెండు సంవత్సరాల గడువు ఇచ్చింది. 1886 మే 1వ తేదీ నుండి కార్మికుల హక్కులు అమలు చేయాలని అల్టిమేటం ఇచ్చింది. ప్రపంచంలోని సోదర కార్మిక సంఘాలకు ఎనిమిది గంటల పని దినం సందేశాన్ని పంపించింది. 1886 వ సంవత్సరం ప్రారంభం తోనే సమ్మె ప్రారంభమైంది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాది కార్మికులు వీధుల్లోకి వచ్చి నినదించారు. దినదినం లక్షలాది మంది కార్మికులు పోరాటంలోకి వస్తూనే ఉన్నారు. కార్మికోద్యమానికి పురిటిగడ్డ అయిన చికాగో నగరంలో 50 వేల మంది కార్మికులు సమ్మెలోకి దిగారు. వారికి మద్దతుగా వారి కుటుంబాలు నిలిచాయి. బ్యానర్లతో, ఊరేగింపు లతో నినాదాలతో, ఉపన్యాసాలతో దిక్కులు పిక్కటిల్లాయి. ప్రభుత్వానికి వణుకు పుట్టింది. పరిశ్రమల యజమానులు గజగజలాడారు. రోజులు గడుస్తున్నాయి.

1886 మే 3వ తేదీన కార్మికులు యుద్ధభేరి మ్రోగించారు. లక్షలాది కార్మికుల తో ప్రదర్శన చికాగో నగరంలో సాగుతోంది. పెట్టుబడిదారులు కన్ను గీటితే రాత్రికి రాత్రే కుట్ర జరిగింది. ప్రశాంతంగాసాగే ఊరేగింపులపై తుపాకీ గుళ్ళు కురిపించాలని, పాలకులు పన్నిన కుయుక్తులతో పరిశ్రమల యజమానులు సంబరపడ్డారు. పోలీసులు తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. అనేక మంది కార్మికులు నేలకొరిగారు. నగరంలో ఎక్కడ చూసినా యుద్ధ వాతావరణమే. చికాగో నగర వీధుల్లో కార్మికుల నెత్తురు ఏరులై పారింది. ఆ నెత్తురు నుండే ఎర్రజెండా ఎగిరింది.

పోరాటంలో పాల్గొంటున్న కార్మికుల పైన కార్మిక నాయకుల పైన కేసులు బనాయించారు. నామమాత్రపు విచారణతో యావజ్జీవ కారాగార శిక్షలు, ఉరిశిక్షలు అమలు చేశారు. కార్మికవర్గం బెదరలేదు." పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప" నినాదం కార్మికవర్గ నినాదమైయిఇంది. ఒక వీరుడు మరణిస్తే వేలకొలది ప్రభవిస్తురు అన్నట్లుగా చావును లెక్కచేయకుండా కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం, అమెరికా పాలకులతో శాంతియుత యుద్ధం చేసింది. కార్మికవర్గం తమ రక్తం వరదలై పారినా వెనకడుగు వేయలేదు. వేలాది కార్మికులు నేలకొరుగుతున్నా పోరాటం చెక్కుచెదరలేదు. చికాగో నగరంలో కార్మికుల నెత్తుటిలో ఎగిరిన ఎర్రజెండా విజయపతాకమయ్యింది. ఎనిమిది గంటల పనిదినం సాధించుకున్నారు. ప్రపంచమంతా ఎనిమిది గంటల పనిదినం పాటించాయి. 1889 లో రెండవ ఇంటర్నేషనల్ సంస్థ మే 1వ తేదీని ప్రపంచ కార్మిక దినోత్సవం గా ప్రకటించింది.

పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు ప్రపంచీకరణ నేపథ్యంలో ఒకటొకటి రద్దవుతున్నాయి. పన్నెండు గంటల పనిదినం ముందుకు వచ్చింది. కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కుకు కష్టమొచ్చింది. మన భారతదేశంలో నలభై నాలుగు రకాల కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఎగ్గొట్టినవారు దేశభక్తుల అవతారం ఎత్తుతున్నారు. వర్గంపై కక్షబూనిన పాలకవర్గం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నది. ఫలితంగా దేశంలో కుబేరుల సంఖ్య పెరిగిపోతుంది. పేదవానికి పట్టెడన్నం కరువవుతోంది. చికాగో వీరులు సాధించిన హక్కులను పోరాడి పునరుద్ధరించు పోవడమే కార్మికుల హక్కులను సాధించుకోవడమే "మే డే" యోధులకు మనమిచ్చే నివాళులు.



**వ్యాసకర్త:**
**సాంబరాజు యాదగిరి**
**93460 18141**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజానాట్యమండలి, తెలంగాణ.**

### అధికారుల బాధ్యతా రాహిత్యం... ఆహూతుల ఆగ్రహం

# రసాభాసగా మారిన గ్రామ సభ

**ధర్మపురి ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికోసం భూ సేకరణలు సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామ సభ రసాభాసగా మారింది. దేవస్థానం అభివృద్ధి కోసం ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ




అధ్యక్షతన జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత మార్గదర్శకత్వంలో, ఆర్డీఓ మాధురి, మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్ రామయ్య, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, వేదికాసీనులై, తహసీల్దార్ వెంకటేష్, డిటి గణేశ్ నిర్వహించిన గ్రామసభలో తగిన ముందస్తు సమాచారం లేకుండా ఆఘమేఘాలపై సభ నిర్వహించిన తీరును ఆహూతులు తప్పు పట్టారు. సర్కులేషన్ అంతగా లేని దిన పత్రిక లో యాడ్ రూపంలో ప్రచురించిన వైనాన్ని నిరసించారు. ముందుగా తహసీల్దార్ వెంకటేష్, భూసేకరణ సంబంధ యాజమాన్య వివరాలను చదివి వినిపించారు. ఆస్తులను బలవంతంగా తీసుకోవడం జరగదని, డబ్బులు ఖాతాలలో జమ చేశాకే చట్టపరంగా స్వాధీన పరచు కుంటారని తహసీల్దార్ వెంకటేశ్ వివరించారు.

**ఆస్తులను వదులు కోమనడం అన్యాయం:**

తాతల కాలం నుండి, దశాబ్దాలుగా దైవ దర్శనాలు, పూజలు చేసుకునేందుకు దేవస్థానం వద్దే ఇళ్ళు నిర్మించు కుని, జీవితాలు వెళ్ళ దీసు కునే తమ ఇళ్లను వదిలి వెళ్లమనడం భావ్యం కాదని ఆహూతులలో అధికులు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసం ఏమేమి చేయనున్నారో ప్రజలకు ముందే స్పష్టం చేయాలన్నారు.

క్షేత్ర వాసులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదు: అడిషనల్ కలెక్టర్ దేవస్థాన అభివృద్ధికి సంబంధించి గృహ, భూసేకరణ విషయంలో ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం ఎవరికీ లేదని అడిషనల్ కలెక్టర్ లత స్పష్టం చేశారు. పెరుగుతున్న భక్తులను దృష్టిలో పెట్టుకొని, వారి సౌకర్యాల, దేవస్థాన అభివృద్ధి కోసం స్థానికుల సహాయం తప్పని సరి అన్నారు. శతాబ్దాలుగా స్థానికుల సహకారం తోనే ఇంత అభివృద్ధి జరిగిందని కీర్తించారు.

భూసేకరణలో కోల్పోతున్న వారి బాధలు అర్థం చేసుకో దగిన వన్నారు. చట్టం ప్రకారం ఇళ్ళు, స్థలాల విలువలు నిర్ణయం అయ్యాక, సదరు డబ్బులు తీసుకుని, అసంతృప్తికి లోనైతే కోర్టు ద్వారా న్యాయ సహాయం పొందే అవకాశం ఉంటుంద న్నారు. త్వరలో తగిన విధంగా మరో సమావేశం నిర్వహించనున్నట్లు అడిషనల్ కలెక్టర్ లత ప్రకటించారు.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

# జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటి సమావేశం

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం స్టాండింగ్ కమిటి సమావేశం చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జడ్పీ కార్యాలయంలో చైర్మన్ చాంబర్ 1, 2,4,7వ స్థాయి సంఘాల



సమావేశాల పై జడ్పీ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి వాటి పరిధిలో జిల్లాలో జరుగుతున్న పనుల గురించి అధికారులతో చర్చించారు. 3వ స్టాయి సమావేశం జెడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన చర్చించారు. 5వ స్టాయి సమావేశం జెడ్పీ మహిళా, శిశు సంక్షేమ శాఖ చైర్మన్ పద్మజా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 6వ స్టాయి సమావేశం జెడ్పీ స్టాండింగ్ కమిటీ చెర్మన్ మారపాక రవి అధ్యక్షతన నిర్వహించారు.

జిల్లా ప్రజాపరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనుల పై అధికారులను జెడ్పి చైర్మన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, కరోనా విపత్కర సమయంలో సైతం గ్రామాలకు ప్రతి మాసం నిధులను సకాలంలో విడుదల చేస్తుందని, సదరు నిధులు సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని, వాటిని వినియోగిస్తు గ్రామాలను పరిశుభ్రంగా చేయాలని, ప్రతి రోజు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు.

# విద్యార్థులకు ఇబ్బందులు కలగవద్దు

### - కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** రాబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలన్నీ



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. సమయానుకూలంగా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను చేరవేసేందుకు గాను బస్సులు నడపాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, శానిటేషన్ పనులు చేపట్టాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలి అన్నారు. పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు భాస్కరరావు, అబ్దుల్ హమీద్, విద్యా శాఖ అధికారి రాము, వైద్య శాఖ అధికారి మహేందర్, పంచాయతీ అధికారి రంగాచారి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రావు, పోలీస్, ఆర్టీసీ, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంగ్రామ పాదయాత్రలో కరీంనగర్ కార్పొరేటర్లు, నాయకులు

**కరీంనగర్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో కరీంనగర్ కార్పొరేటర్లు కోలాగాని శ్రీనివాస్, కచ్చు రవి, కాసర్ల ఆనంద్ బిజెపి నాయకులు కటకం లోకేష్, కరండ్ల మధుకర్, బండారి గాయత్రి, ఎలుక అభిలాష్, అప్పాల శ్రీనివాస్, కైలాస నవీన్, అజయ్, విజయ్ లు నారాయణపేట జిల్లా ఓబులాపురం వద్ద పాల్గొని సంఘీభావంగా బండి సంజయ్ కుమార్ తో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్పొరేటర్ లు మాట్లాడుతూ.... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర తో టిఆర్ఎస్ పార్టీ పునాదులు కదులు తున్నాయని, ఆ పార్టీ కోటలకు బీటలు ఏర్పడుతున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, అమరవీరుల ఆశయ సాధన అధికారంలో ఉన్న టీఆర్ఎస్ విస్మరించిందని, అందుకే ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపడానికి, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజల వద్దకు రావడానికి పాదయాత్ర చేపట్టారని తెలిపారు.

## పాఠశాల కాంపౌండ్ వాల్‌కి భూమి పూజ చేసిన జెడ్పీ చైర్మన్

చిల్పూర్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు): మండలంలోని రాజవారం గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర



ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో పాఠశాల కాంపౌండ్ వాల్ కి భూమి పూజ చేసిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ర% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పగల సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గారి నాయకత్వం ద్వారా అభివృద్ధి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల కృష్ణా మోహన్ రెడ్డి, యంపిటిసి మారేపల్లి లలితా శ్యామ్ కుమార్ రెడ్డి, పిఆర్ఏఈ సందీప్, వర్క్ ఇన్స్పెక్టర్ యాదగిరి, తీగల తండ సర్పంచ్ తాగుర్ తదితరులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణను

## సన్మానించిన న్యాయవాదులు

**ధర్మపురి ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** న్యాయవాదుల అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తామని బార్ అసోషియేషన్ అధ్యక్షులు



తిరమందాసు సత్యనారాయణ అన్నారు. సత్యనారాయణ జన్మదినం సందర్భంగా న్యాయవాదుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బందెల రమేష్, రామడుగు రాజేష్, ఆలుక వినోద్, గుడ జితేందర్ రెడ్డి, సాంబరాజుల కార్తీక్, జాజాల రమేష్, బత్తిని ఇంద్రకరణ్, పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి-శ్రీ శారద చంద్రమౌళీశ్వర రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీమత్పర్మహంసా పరివ్రాజకాచార్య నృసింహ భారతి స్వామి వారి దివ్య సన్నిధి లో ఉచిత సామూహిక ఉపనయనములు




నిర్వహించారు. ప్రతి ఏడు ఇదే విధంగా ఉపనయనంలతో పాటు ప్రతిభ పురస్కారాలు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సాహ పరుస్తున్నారు. వివిధ రాష్ట్రములలోని ప్రముఖ దేవాలయాలలో లోక కళ్యాణం కోసం పాంచాహానిక హోమాలు, దేవత కళ్యాణాలు నిర్వహిస్తున్నారు. కార్తీక సమారాధన లు నిర్వహిస్తున్నారు. ఈ సమితి లో సుమారు 500 పైబడి సభ్యులు ఉన్నారు. వ్యవస్థాపక మండలి బాధ్యులు ధోర్బల కృష్ణ మూర్తి శర్మ, నెమ్మాని విష్ణుమూర్తి శర్మ, సిరిసిల్ల రాం ప్రసాద్ శర్మ తో పాటు మహాదేవ భట్ల లక్ష్మణ శర్మ, రామోజ్జుల విజయకుమార్ శర్మ, యలమంచి రామకృష్ణ శర్మ తదితర సభ్యులచే వివిధ సామాజిక సేవలు అందిస్తున్నారు.



# 153 థియేటర్లలో ఫ్యాన్స్ కోసం మెగా ట్రీట్ రెడీ

టాలీవుడ్ బిగ్ బాస్ మెగాస్టార్ చిరంజీవి సినిమా కోసం ఆయన అభిమానులు దాదాపు రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఆయన సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వచ్చేస్తుందా? ఎప్పుడెప్పుడు చూసేయ్యాలా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సారి మెగాస్టార్ తో కలిసి మెగా పవర్ స్టార్ కూడా కలిసి ఒకే సినిమాలో సందడి చేయడంతో మెగా అభిమానుల్లో ఆ ఆసక్తి మరింత రెట్టింపైంది. ఇద్దరు అభిమాన హీరోలని ఒకే స్క్రీన్ పై ఎప్పుడెప్పుడు చూడాలా? అని ఎదురుచూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి సారి కలిసి నటించిన చిత్రం 'ఆచార్య'.స్టార్ డైరెక్టర్ కొరటాల శివ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. అయితే మూవీ రిలీజ్ డేట్ ప్రకటించి చాలా రోజులవుతున్నా ఈ ప్రాజెక్ట్ నుంచి అప్ డేట్ వచ్చి చాలా రోజులే అవుతోంది. ఈ నేపథ్యంలో మెగా స్టార్ అభిమానులకు మెగా ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. రిలీజ్ టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ చిత్రం నుంచి ట్రైలర్ ని రిలీజ్ చేయబోతున్నారు. ఏప్రిల్ 12న మంగళవారం సాయంత్రం 5:49 నిమిషాలకు 'ఆచార్య' ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేయబోతున్నామంటూ ఇప్పటికే ప్రకటించేసింది. ఈ సినిమా కోసం దాదాపు రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న అభిమానులకు 'ఆచార్య' టీమ్ మెగా ట్రీట్ ని ప్లాన్ చేసింది. ఇది మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 153వ చిత్రం. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్ ని కూడా 153 థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు. ఇదే విషయాన్ని చిత్ర బృందం సోమవారం ప్రకటించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన థియేటర్లతో పాటు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లోని పాపులర్ థియేటర్లలో 'ఆచార్య' ట్రైలర్ ని ప్రదర్శించబోతున్నారు. ఇందుకు సంబంధించిన థియేటర్స్ లిస్ట్ ని కూడా మేకర్స్ సోమవారం సోషల్ మీడియా ట్విట్టర్ ద్వారా విడుదల చేసింది. దీంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. 'ఆచార్య' రిలీజ్ కు ముందే ట్రైలర్ ట్రీట్ తో మెగా అభిమానులు సెలబ్రేషన్స్ మోడ్ లోకి వెళ్లబోతున్నారు. ట్రైలర్ రిలీజ్ తో ఓ రేంజ్ లో బిగ్ స్క్రీన్స్ లో మాస్ యుఫోరియా ప్రారంభం కాబోతోంది. ఇక థియేటర్ల వద్ద మాస్ అభిమానులు పూనకాలతో జాతరకు శ్రీకారం చుట్టడం ఖాయం అంటున్నారు.

# కథ డిమాండ్ చేస్తే అందాల ప్రదర్శనకు గ్రీన్ సిగ్నల్

మాళవిక మోహనన్... ఈ పేరును సౌత్ సినీ ప్రేక్షకులకు ముఖ్యంగా తమిళ ఆడియన్స్ కు ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. తెలుగు లో ఈ అమ్మడు ఎంట్రీ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ ఈమె షేర్ చేసిన ఫోటోలు మరియు వీడియోలు నెటిజన్స్ ను ముఖ్యంగా కుర్రకారును ఉక్కిరి బిక్కిరి చేశాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. తమిళ చిత్రం 'మారన్' తో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన మాళవిక అంతకు ముందు తమిళ సూపర్ స్టార్స్ అయిన రజినీకాంత్ మరియు విజయ్ ల చిత్రాల్లో కూడా నటించిన విషయం తెల్సిందే. ఇప్పటి వరకు ఈ అమ్మడు స్కిన్ షో చేసేందుకు అవకాశం రాలేదు. అందుకు సంబంధించిన కథలు ఈమె వద్దకు  తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చిట్ చాట్ సందర్బంగా అందాల ఆరబోత విషయంలో స్పందించింది. ఇప్పటివరకు మీరు నటించిన సినిమాల్లో స్కిన్ షో చేయలేదు.. స్కిన్ షో చేసే ఉద్దేశ్యం లో మీరు లేరా అంటూ ప్రశ్నించగా అందుకు సమాధానంగా ఆమె మాట్లాడుతూ.. కథ డిమాండ్ చేస్తే తప్పకుండా నేను సినిమా కోసం స్కిన్ షో చేసేందుకు సిద్దం అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్ గా ప్రస్తుతం పెద్ద స్టార్స్ కు జోడీగా అవకాశాల కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడు త్వరలోనే ప్రభాస్ హీరోగా రూపొందబోతున్న మారుతి చిత్రం రాజా డీలక్స్ లో ఒక హీరోయిన్ గా నటించబోతున్నట్లుగా తెలుస్తోంది. తాజాగా మాళవిక చేసిన ప్రకటన తో ఖచ్చితంగా రాజా డీలక్స్ లో ఆమెతో స్కిన్ షో చేయించేలా స్క్రిప్ట్ ను రెడీ చేసుకోవాలంటూ మారుతికి అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అక్కినేని హీరోతో జాన్వీ కపూర్.. ఈసారి ఖాయమేనా?



అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. 'ధఢక్' అనే హిందీ మూవీతో సినీ రంగప్రవేశం చేసిన ఈ అందాల భామ.. ప్రస్తుతం బాలీవుడ్లో క్రేజీ హీరోయిన్గా మారిపోయింది. నటన మాత్రమే కాకుండా గ్లామర్తోనూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తూ వరుస ఆఫర్లను అందుకుంటోంది. ఇకపోతే జాన్వీ కపూర్ ఎప్పటి నుంచో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇవ్వాలని ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొరటాల శివ కాంబినేషన్లో తెరకెక్కబోయే 'ఎన్టీఆర్30'లో జాన్వీ హీరోయిన్గా నటించే అవకాశాన్ని అందుకుందని.. ఆ పాన్ ఇండియా మూవీతోనే ఆమె ఎంట్రీ ఉంటుందని ఈ మధ్య జోరుగా వార్తలు వచ్చాయి. కానీ తారక్ తో సినిమా చేస్తుందని వచ్చే వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని ఆమె తండ్రి బాలీవుడ్ బడా నిర్మాత బోనీ కపూర్ స్పష్టం చేశారు.  అయితే మంచి స్క్రిప్ట్ మంచి డైరెక్టర్ దొరికితే జాన్వీ కపూర్ తెలుగులో తప్పకుండా యాక్ట్ చేస్తుందని ఆయన తెలిపారు. దీంతో ఎప్పుడెప్పుడు ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుందా అని చాలా మంది ఈగర్గా వెయిట్ చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఓ క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. అక్కినేని ప్రిన్స్ అఖిల్ మూవీతో జాన్వీ కపూర్ తెలుగు ప్రేక్షకులను పలకరించబోతోందట. ప్రస్తుతం అఖిల్  స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డితో 'ఏజెంట్' అనే మూవీ చేస్తున్నాడు. స్పై థ్రిల్లర్గా రూపుదిద్దుకున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం ఆగస్టు 12న విడుదల కానుంది. అయితే ఈ మూవీ తర్వాత అఖిల్తో ప్రముఖ బాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ ఓ పాన్ ఇండియా చిత్రం ప్లాన్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.కరణ్ జోహర్ ఇప్పటికే ఈ చిత్ర కథను సిద్ధం చేయించి.. ఓ మంచి డైరెక్టర్ను కూడా లైన్లో పెట్టాడట. ప్రస్తుతం ఈ సినిమాకి సంబధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయట. అయితే ఈ సినిమాలో అఖిల్ సరసన జాన్వీ కపూర్ పర్ఫెక్ట్ సెట్ అవుతుందని భావించి.. ఆమెతో సంప్రదింపులు జరిపారట. జాన్వీ పాజిటివ్గా స్పందించడంతో.. ఆమె హీరోయిన్గా ఖాయమైందని వార్తలు వస్తున్నాయి. మరి ఈ వార్తలు ఎంత వరకు నిజమో తెలియాలంటే చిత్ర టీమ్ నుంచి అధికారిక ప్రటకన రావాల్సిందే...

# ఎన్టీఆర్ చరణ్ హై ఓల్టేజ్ నాటు నాటు

రాజమౌళి సినిమా అంటేనే భారీతనం. ఆయన యాక్షన్ సన్నివేశాలు మాత్రమే కాకుండా ఆయన పాటలు కూడా ఓ రేంజ్ లో భారీతనంతో కళ్ల ముందు విజువల్ వండర్ గా కదలాడుతాయి అనడంలో సందేహం లేదు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఆర్ ఆర్ ఆర్ సినిమాకు సంబంధించిన చర్చ ఓ రేంజ్ లో జరుగుతుంది. భారీ ఎత్తున అంచనాల నడుమ తెరకెక్కి ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆర్ ఆర్ ఆర్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను దక్కించుకుంది. సినిమా విడుదలకు ముందు ప్రతి ఒక్కరు కూడా ఆర్ ఆర్ ఆర్ సినిమా లోని నాటు నాటు పాట గురించి చర్చించారు. ఆ పాట లో ఇద్దరు హీరోల డాన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు కూడా అన్నారు. దాంతో అంచనాలు భారీగా పెరిగాయి. సినిమాలో నాటు నాటు పాటను చూసి ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు. ఇప్పటి వరకు ఇలాంటి డాన్స్ ను ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై చూడలేదు అంటూ అభిమానులు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. నాటు నాటు సాంగ్ కు ఇంకా కూడా థియేటర్లలో లేచి నిల్చుని అభిమానులు ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాలోని భారీ యాక్షన్ సన్నివేశాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ పాట కూడా కీలక పాత్ర పోషించింది అనడంలో సందేహం లేదు. రాజమౌళి ఈ సినిమా షూటింగ్ కోసం ఇద్దరు హీరోలకు కూడా చుక్కలు చూపించాడట. తాజాగా ఆ పాట వీడియోను విడుదల చేశారు. నాటు నాటు వీడియో సాంగ్ కు అనూహ్యంగా రెస్పాన్స్ దక్కింది. మూడు గంటల్లో ఏకంగా 1.5 మిలియన్ ల వ్యూస్ ను దక్కించుకోవడం తో పాటు రెండు లక్షలకు మించిన లైక్స్ ను కూడా దక్కించుకుంది.




# అందుకే మీడియాకు దూరంగా ఉంటా: హీరో విజయ్

నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన భారీ చిత్రం 'బీస్ట్'. పూజా హెగ్డే కథానాయికగా నటించిన ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నాడు. కళానిధి మారన్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 13వ తేదీన బీస్ట్ చిత్రం తెర మీదకు రానుంది. ఇదిలా ఉంటే ఈ చిత్ర హీరో విజయ్ తన చిత్రాల ప్రమోషన్ కార్యక్రమాలకు, ప్రెస్ మీట్లకు దూరంగా ఉంటారు. అయితే తన తాజా చిత్రం 'బీస్ట్' ప్రచార కార్యక్రమాల్లో విజయ్ కనిపించడం అంతటా చర్చనీయాంశంగా మారింది. ఇక తాజాగా 'బీస్ట్' చిత్ర దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్తో కలిసి విజయ్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో భాగంగా విజయ్ మాట్లాడుతూ తాను మీడియాకు ఎందుకు దూరంగా ఉంటాడో తెలిపాడు. చాలా ఏళ్ల క్రితం తనకు జరిగిన ఓ సంఘటనతో తాను మీడియాకు దూరమయ్యానని వెల్లడించారు. అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తాను ఒకటి మాట్లాడితే ఆ మీడియా వాళ్లు మరొకటి రాశారన్నాడు. అయితే మరుసటి రోజు పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నాడు. ఆ వ్యాఖ్యలు చేసింది అసలు నేనేనా అనుకునేలా నా మాటలు మార్చి రాసారన్నాడు. ఇక దాంతో నువ్విలా మాట్లాడావంటే మేము నమ్మలేకపోతున్నాం అంటూ తన సన్నిహితులు సైతం అదే అభిప్రాయం వ్యక్తం చేశారని విజయ్ వెల్లడించారు. అలా నాడు తాను అనని మాటలు అన్నట్టుగా రాయడంతో ఆ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయని తెలిపాడు.



# పారిస్ వీధుల్లో సూపర్ స్టార్ హల్ చల్

సినిమా పూర్తి కాగానే మన స్టార్స్ చాలా వరకు విశ్రాంతి మోడ్ లోకి వెళ్లిపోతుంటారు. ఫ్యామిలీతో కలిసి సరదాగా విహార యాత్రకు వెళుతుంటారు. విదేశాలు చుట్టొస్తుంటారు. ఇందులో ముందు వరుసలో నిలిచే హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు. ఏడాదిలో చాలా వరకు విదేశాల్లో ఫ్యామిలీతో సరదాగా విహరిస్తూ విలువైన సమయాన్ని ఫ్యామిలీతో గడిపేస్తుంటారు. ప్రస్తుతం మహేష్ బాబు అదే పనిలో వున్నారు. ఆయన నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ సర్కారు వారి పాట. పరశురామ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. మే 12న వరల్డ్ వైడ్ గా ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్ సాంగ్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. దీనికి తోడు స్వయంగా మహేష్ ఈ మూవీ పోకిరి వైబ్స్ ని



కలిగిస్తోందని ఆ రేంజ్ హిట్ కావడం గ్యారంటీ అంటూ హింట్ ఇచ్చేయడంతో మహేష్ ఫ్యాన్స్ ఆనందంతో సంబరాల్లో మునిగితేలుతున్నారు. సినిమా రిలీజ్ కి మరో రెండు వారాలు మాత్రమే వుండటంతో చిత్ర బృందం ప్రచార పర్వానికి తెరలేపింది. మే 2 న ఈ మూవీ ట్రైలర్ ని విడుదల చేస్తున్నట్టుగా చిత్ర బృందం గురువారం సాయంత్రం ఓ పోస్టర్ ని విడుదల చేస్తూ ప్రకటించింది. చాలా రోజులుగా ఈ వార్త కోసం ఎదురుచూస్తున్న అభిమానులు ఆనందంతో గెంతులేస్తున్నారు. టీజర్ తో సినిమా ఓ రేంజ్ లో వుంటుందని క్లారిటీ ఇచ్చిన మేకర్స్ ట్రైలర్ తో ఆ అంచనాలని మరింతగా పెంచబోతున్నారు. యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలోని మహేష్ టుక్ ఇప్పటికే అభిమానుల్లో ట్రేడ్ వర్గాల్లో సినిమాపై మంచి బజ్ ని క్రియేట్ చేసింది. ఇదిలా వుంటే సూపర్ స్టార్ మహేష్ ఫ్యామిలీతో కలిసి పారిస్ వీధుల్లో విహరిస్తున్నారు. ఇటీవలే సర్కారు వారి పాట చిత్రీకరణ పూర్తయిపోవడంతో విశ్రాంతి కోసం కుటుంబంతో కలిసి పారిస్ వెళ్లిన  సూపర్ స్టార్ మహేష్ పిల్లలు సతార గౌతమ్ తో కలిసి పారిస్ వీధుల్లో విహరిస్తూ హల్ చల్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోని సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా మహేష్ వైఫ్ నమ్రత అభిమానులతో పంచుకున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com